


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

TELANGANA RISING
CURE - PURE - RARE

సంపుటి : 19 సంచిక : 46 | 26-04-2026 ఆదివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00

## తెలంగాణ రాజకీయ

# యవనికపై కొత్త పార్టీ



- కవిత సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర సేన ఆవిర్భావం
- తెలంగాణ కోసం పిడికిలి బిగించి కొట్లాడినం
- నా చెమటను చిందించి..పోరాటం చేశా
- సామాజిక తెలంగాణ కల సాకారం కాలేదు
- తెలంగాన కోసం పోరాడిన వారంతా మోసపోయారు
- మునుపటి కెసిఆర్..ఇప్పుడు లేడన్నది సత్యం
- పాలమూరు-రంగారెడ్డిని కూడా పూర్తి చేసుకోలేదు
- అందుకే ప్రజల పక్షాన..ప్రజల కోసం టిఆర్‌ఎస్‌తో వచ్చా
- పార్టీ పేరు, జెండా, ఎజెండాను ప్రకటించిన కవిత

తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ ఆవిర్భవించింది. కల్వకుంట్ల కవిత నూతన రాజకీయ పార్టీని ప్రకటించారు. 'తెలంగాణ రాష్ట్ర సేన'గా నామకరణం చేశారు. ఈ మేరకు మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో ఏర్పాటు చేసిన భారీ సభలో పార్టీ పేరును కవిత ప్రకటించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. రాష్ట్రంలో ఉన్నమూడు పార్టీలు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం లేదన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల అవినీతి, కాంగ్రెస్ మోసం, బిజెపిల చేతగానితనం కారణంగా తెలంగాణ రాష్ట్రస సేన ఏర్పాటు తప్పలేదన్నారు.




## ఎంతయినా

# ఒరిజినల్ ..ఒరిజినలే

### కవిత పార్టీపై బిఆర్‌ఎస్ సెటైర్లు

### అసలు ఒరిజినలే లేదుగా అంటూ టిఆర్‌ఎస్ ప్రతిదాడి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

కవిత పార్టీపై బీఆర్ఎస్ వ్యంగ్యంగా స్పందించింది. కవిత తన కొత్త పార్టీ పేరును టీఆర్ఎస్ (తెలంగాణ రాష్ట్ర సేన)గా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ అంశంపై స్పందించిన



బీఆర్ఎస్.. ఎంతైనా ఒరిజినల్ ఒరిజినలే అని సెటైర్ వేసింది. కవిత పార్టీ పేరును కాపీ కొట్టిందని అర్థం వచ్చేలా ట్వీట్ చేసింది. సెటైర్‌గా ఒరిజినల్, డూప్లికేట్ కోల్గేట్, బిస్లేరీ ఫొటోలు షేర్ చేసింది బీఆర్ఎస్. ఒరిజినల్ ఎప్పటికీ ఒరిజినలే అంటూ బీఆర్ఎస్ పోస్ట్ చేసింది. అయితే టిఆర్ఎస్ అన్న ఒరిజినల్ పార్టీ కూడా ఇప్పుడు తమ వద్ద లేదన్న ఇంగితం కూడా బిఆర్ఎస్ గుర్తించలేదు. ఒరిజినల్ ఉంటే డూప్లికేట్ గుర్తించవచ్చారు. ఒరిజినల్ లేకుండానే బిఆర్ఎస్ విమర్శలు చేస్తోందని కొత్తగా ఏర్పాటైన టిఆర్ఎస్ నేతలు అప్పుడే విమర్శలకు పదను పెట్టారు. అంతేగాదు ఆయన ఫామ్‌హౌజ్నుంచి రారు అని కూడా కెసిఆర్‌పై సెటైలర్లు గుప్పించారు.



# కవిత పార్టీతో ఒరిగేదేమీ లేదు

### తెలంగాణలో వచ్చేది బిజెపియే

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు



## మరో 47మంది అజ్ఞాత

# మావోల లొంగుబాటు

### గణపతి తదితరులు ఇంకా అజ్ఞాతంలోనే ఉన్నారు

### తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి వెల్లడి

వార్త 2లో



# మే9న ప్రధాని మోడీ పర్యటన

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో వచ్చే నెల 9వ తేదీన పర్యటించనున్నారు. ప్రధాని పర్యటనలో భాగంగా సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించే అవకాశం ఉంది. ఈ పర్యటనలో ప్రధానంగా రాష్ట్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారని తెలుస్తోంది. అలాగే ఇప్పటికే పూర్తయిన కొన్ని ప్రాజెక్టులను జాతికి అంకితం చేసే కార్యక్రమాలు కూడా ఉండే అవకాశముంది.

## మే 5నుంచి బెంగాల్లో

# మహిళలకు స్వేచ్ఛ

రాత్రి ఒంటిగంట తరవాత కూడా స్వేచ్ఛగా రావచ్చు ఎన్నికల ప్రచారంలో కేంద్రహోంమంత్రి అమిత్ షా





# బిఆర్‌ఎస్ ఉండి అవినీతిలో భాగస్వామ్యం

వార్త 2లో

# ఖచ్చితంగా ముఖ్యమంత్రిని అవుతా

### గన్‌పార్క్ వద్ద అమరులకు కవిత నివాళి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

చ్చితంగా ముఖ్యమంత్రి అయ్యి తీరుతానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణలో కొత్త విప్లవం మొదలైందని, ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఇవాళ పార్టీ



ఆవిర్భావం సందర్భంగా.. మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో భారీ సభ ఏర్పాటు చేశారు. ఆవిర్భావ సభకు ర్యాలీగా వెళ్తున్న కవితను మీడియా ప్రశ్నించగా.. ఈ మేరకు సమాధానమిచ్చారు. అంతకుముందు ఇంట్లో సర్వమత ప్రార్థనలు నిర్వహించిన కవిత.. తన భర్త, కుటుంబ సభ్యుల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం గన్‌పార్కు వద్దకు చేరుకొని తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. అక్కడి నుంచి మునీరాబాద్‌కు ర్యాలీగా బయల్దేరారు.

# తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ

## కవిత సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర సేన ఆవిర్భావం

తెలంగాణ కోసం పిడికిలి బిగించి కొట్లాడినం

నా చెమటను చిందించి..పోరాటం చేశా

సామాజిక తెలంగాణ కల సాకారం కాలేదు

తెలంగాణ కోసం పోరాడిన వారంతా మోసపోయారు

మునుపటి కెసిఆర్..ఇప్పుడు లేడన్నది సత్యం

పాలమూరు-రంగారెడ్డిని కూడా పూర్తి చేసుకోలేదు

అందుకే ప్రజల పక్షాన..ప్రజల కోసం టిఆర్ఎస్‌తో వచ్చా

పార్టీ పేరు, జెండా, ఎజెండాను ప్రకటించిన కవిత

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి





తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ ఆవిర్భవించింది. కల్వకుంట్ల కవిత నూతన రాజకీయ పార్టీని ప్రకటించారు. 'తెలంగాణ రాష్ట్ర సేన'గా నామకరణం చేశారు. ఈ మేరకు మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో ఏర్పాటు చేసిన భారీ సభలో పార్టీ పేరును కవిత ప్రకటించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. రాష్ట్రంలో ఉన్నమూడు పార్టీలు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం లేదన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల అవినీతి, కాంగ్రెస్ మోసం, బిజెపిల చేతగానితనం కారణంగా తెలంగాణ రాష్ట్రస సేన ఏర్పాటు తప్పలేదన్నారు. ఈ మూడు పార్టీలకు వ్యతిరేకంగా పోరాడడమే ఎజెండగా ఐదు ప్రధాన హామీలతో పాంచజన్యం పూరించారు. ఏ కలలతో తెలంగాణ తెచ్చుకున్నామో అవి నిజం కాలేదన్నారు. తను తెలంగాణ కోసం అనేక కష్టాలు పడి.. పిడికిలి బిగించి కొట్లాడామన్నారు. జాగృతి కార్యకర్తలు తెలంగాణ సాంస్కృతిక దీపాన్ని పదిలంగా కాపాడుకున్నారని చెప్పారు. కాళరాత్రిలో కాగడా వలే తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ జాగృతి ఉద్యమకారులకు వెలుగునిచ్చింది. తెలంగాణ సమాజానికి కాంతిరేఖగా మారింది. మరోసారి బతుకమ్మను ప్రపంచానికి పరిచయం చేసుకున్నాం. ఇవాళ నా జీవితంలో మరిచిపోలేని రోజు అవుతుంది. తెలంగాణ భవిష్యత్ రాసుకోవడానికి మనందరి భాగస్వామ్యం కావాలి. కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ ఉద్యమ రథం దారి తప్పింది. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రజల ఆర్తిని అర్థం చేసుకోలేకపోయింది. సామాజిక తెలంగాణ రథ చక్రం విరిగి ముక్కలైంది. కొత్త రాష్ట్రంలో జరగాల్సిన పనులు సరిగా జరగలేదు. తెలంగాణ వస్తే బానిస సంకెళ్లు పోతాయని భావించాం. కానీ, రైతులకు బేడీలు పడ్డాయి.. ఇసుక దందా వల్ల దళితులు దెబ్బలు తిన్నారు. ఫోన్లు ఎక్కడ వింటున్నారోనని భయం.. వ్యక్తిగత స్వేచ్ఛ లేదు. దారుణమైన నిఘా నీడలో తెలంగాణ అంతా బతికింది. మనం అనుకున్న తెలంగాణ రాలేదనేది ముమ్మాటికీ వాస్తవం. ఆనాడు పరిపాలించిన కుటుంబంలో నేను కూడా ఒక భాగం. అందుకే కొన్ని విషయాల్లో సిగ్గుపడుతున్నా. తెలంగాణ ప్రజలను క్షమించాలని కోరుతున్నా అని ప్రకటించారు. తెలంగాణ సాధించినందుకు చాలా గర్వపడుతున్నా. జన్మధన్యమైందని భావిస్తున్నా. కానీ, తప్పులో నాకూ భాగం ఉన్నందుకు క్షమాపణ చెబితే సరిపోదు. సామాజిక తెలంగాణ కోసం నడుం బిగించి కష్టపడి పని చేయాలి. పని చేయడం కోసమే తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) ప్రజల ముందుకు వచ్చిందని అన్నారు. మా పని తీరు ఎలా ఉంటుందో ప్రజలు చూస్తారు. ప్రజలకు మంచి చేయాలంటే పోరాడితే సరిపోదు.. రాజకీయ అధికారం ఉండాలి. అది తోడైతేనే ప్రజలకు మంచి చేయగలం. ఏ పార్టీకైనా ఆత్మ, నేపథ్యం ఉండాలి. బీఆర్ఎస్ సాంకేతికంగా ఉన్నా ఆత్మను కోల్పోయింది. బీఆర్ఎస్ ఆత్మ కోల్పోయినందుకే తెలంగాణ రాష్ట్ర సేన వచ్చింది. నాటి టీఆర్ఎస్ కోసం నా రక్తం, చెమట, సమయం ధారపోశా. పార్టీ బలోపేతం కోసం పని చేశా. ఆనాటి కేసీఆర్ వేరు.. ఇప్పటి కేసీఆర్ వేరు. చేనేత కార్మికులు చనిపోతుంటే.. ఆనాటి కేసీఆర్ భిక్షాటన చేశారు. ఇవాళ్టి కేసీఆర్ మారిన మనిషి.. మర మనిషి.. మన మనిషి కాదు. ఎక్కడ చిన్న కష్టం వచ్చినా ఆ సార్ రారు.. ఎందుకంటే ఆయన మారిన మనిషి. గుంటనక్కలు, తోడేళ్ల చేతిలో కేసీఆర్ ఖైదీ అయ్యారు. పంజాబ్, గుజరాత్, బిహార్ వెళ్లి జాతీయ పార్టీ పెట్టాలని చూశారు. కేంద్రంతో గొడవ పెట్టుకోకుండా ఉండి ఉంటే పాలమూరు పూర్తయ్యేది. నేను ఎన్ని మాట్లాడినా బీఆర్ఎస్ నేతలు బయటకు వచ్చి జవాబివ్వట్లేదు. సమాధానం చెప్పకపోతే.. ప్రజలే బయటకు లాగి జవాబు చెప్పేలా చేస్తారని కూడా చిన్న హెచ్చరిక చేశారు. తెలంగాణలోని 3.5 కోట్ల మందికి అమ్మగా పరిణతి చెందాలనుకుంటున్నా. అమ్మతనంతో పాలన చేస్తేనే బిడ్డలకు కష్టం వస్తే తీరుస్తుంది. తెలంగాణలో ఏళ్ల తరబడి భూస్వామ్య వ్యవస్థ నడిచింది. ఎందరో మహనీయులు పోరాడితే కొంత సమానత్వం వచ్చింది. మలిదశ ఉద్యమంలో కేసీఆర్, ఉద్యమకారులు పోరాడితే కొత్త రాష్ట్రం వచ్చింది. రాజకీయ శక్తితో పోరాటాలు మిళితం చేసి సామాజిక న్యాయ తెలంగాణ సాధిస్తాం. భాజపాకి రాష్ట్ర ఏర్పాటే ఇష్టం లేదు. 'తల్లిని చంపారు.. పిల్లను బతికించారని' ఒకరు అన్నారు. భారత్, పాక్ విడదీసినట్లు తెలుగు రాష్ట్రాలను విభజించారని మరో ఎంపీ చెప్పారు. అయినా, భాజపా బానిస ఎంపీలు ఒక్క మాట మాట్లాడలేదు. తెలంగాణ నుంచి 7 మండలాలు లాక్కుంటే భాజపా ఎంపీలు మాట్లాడరు. విభజన హామీలు నెరవేర్చకపోతే భాజపా ఎంపీలు మాట్లాడరు. సామాజిక న్యాయానికి బద్ధ వ్యతిరేకి భాజపా. తెలంగాణ భాజపా ఎంపీలకు సవాల్ విసురుతున్నా.. తెలంగాణ తల్లి బిడ్డలైతే ఏపీలో కలిసిన కనీసం 5 గ్రామాలను వెనక్కి వచ్చేలా చూడాలి. భద్రాచలం వద్ద ఉన్న 5 గ్రామాలు పోతే రాముడి గుడి మునుగుతుంది. గ్రామాలను వెనక్కి తీసుకురావడానికి జాగృతి తరఫున కేంద్రానికి లేఖ రాశాం. మూడు పార్టీలపై అలుపెరగని పోరాటానికి కార్యకర్తలంతా సిద్ధం కావాలని కవిత అన్నారు.

## కవిత పార్టీతో ఒరిగేదేమీ లేదు

తెలంగాణలో వచ్చిదే బిజపియే

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

కల్వకుంట్ల కవిత నేడు తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ పేరు ప్రకటించారు. ఇక కవిత కొత్త పార్టీపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు స్పందించారు. కేఏ పాల్ కూడా పార్టీ పెట్టారని గుర్తు చేశారు. ఏ పార్టీ ప్రజల గురించి ఆలోచిస్తుంది.. అనేది ప్రజలు ఆలోచించాలని పిలుపునిచ్చారు. 12 ఏళ్ల పాలనలో నరేంద్ర మోడీ అవినీతి రహిత పాలన అందించారని చెప్పారు. 'గతంలో టీఆర్ఎస్.. ఇప్పుడు బీఆర్ఎస్ పుట్టబోయే బిడ్డ పేరు టీఆర్ఎస్ అంటా.. ఎన్ని పార్టీలు వచ్చినా.. ఎన్ని పార్టీలు ఉన్నా బీజేపీకి ఇబ్బంది లేదు.. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని రామచందర్‌రావు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. టీఆర్ఎస్ అధినేత్రి కవిత పార్టీ ఆవిర్భావ సభలో బీజేపీపై ఫైర్ అయ్యారు. తెలంగాణ నుంచి 7 మండలాలు లాక్కుంటే బీజేపీ ఎంపీలు మాట్లాడటం లేదన్నారు. 'విభజన హామీలు నెరవేర్చకపోతే బీజేపీ ఎంపీలు మాట్లాడరు. సామాజిక న్యాయానికి బద్ధ వ్యతిరేకి బీజేపీ. తెలంగాణ బీజేపీ ఎంపీలకు సవాల్ విసురుతున్నా.. తెలంగాణ తల్లి బిడ్డలైతే ఏపీలో కలిసిన కనీసం 5 గ్రామాలను వెనక్కి వచ్చేలా చూడాలి. భద్రాచలం వద్ద ఉన్న 5 గ్రామాలు పోతే రాముడి గుడి మునుగుతుంది. గ్రామాలను వెనక్కి తీసుకురావడానికి జాగృతి తరఫున కేంద్రానికి లేఖ రాశాం. మూడు పార్టీలపై అలుపెరగని పోరాటానికి కార్యకర్తలంతా సిద్ధం కావాలని కవిత పేర్కొన్నారు. బిజెపి ప్రజలకోసం పనిచేసే పార్టీ అని రామచంద్రరావు అన్నారు. పార్టీకి కేబర్, లీడర్ ఉన్న పార్టీ అన్నారు. కవిత పార్టీతో తెలంగాణకు ఒరిగేదేమీ లేదన్నారు.

## టిఆర్ఎస్ ఆవిర్భావంతో బిఆర్ఎస్‌కు షాక్

తమ బ్రాండ్ పోవడంతో నేతల్లో ఆందోళన

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణలో మరో కొత్త పార్టీ పురుడు పోసుకుంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ పార్టీని ఆవిష్కరించారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మునీరాబాద్‌లోని అద్వయ కన్వెన్షన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ మీటింగ్‌లో కవిత తన కొత్త పార్టీ పేరు 'తెలంగాణ రాష్ట్ర సేనగా అంటే టిఆర్ఎస్‌గా ప్రకటించారు. పార్టీ పేరు బిఆర్ఎస్‌కు షాక్‌కు గురి చేసింది. శనివారం ఉదయం కవిత సర్వ మత ప్రార్థనలు చేశారు. బంజారాహిల్స్‌లోని తన నివాసం నుంచి ర్యాలీగా బయల్దేరారు. గన్‌పార్కులో అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం నేరుగా సభా ప్రాంగణానికి చేరుకుని ఉదయం 10 గంటలకు పార్టీ పేరు ప్రకటించారు. అనంతరం.. పార్టీ జెండా విష్కరించారు. ఈ పార్టీ పేరు బీఆర్ఎస్‌ను బిగ్ షాక్‌కు గురి చేసింది. ఇదిలా ఉండగా.. పార్టీ ప్రకటించే సభా ప్రాంగణాన్ని తెలంగాణ కలలు ఉట్టిపడేలా డిజైన్ చేయడం ఆకట్టుకుంది. వరంగల్ కాకతీయ కళా తోరణం ఆకృతిలో ఏర్పాటు చేసిన ప్రధాన ద్వారం, తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బీఆర్ అంబేద్కర్, జ్యోతిరావు ఫులే, ఆచార్య జయశంకర్ విగ్రహాలను సైతం ఏర్పాటు చేశారు. ద్వారానికి చాకలి ఐలమ్మ పేరు పెట్టారు. బిఆర్ఎస్‌ను మళ్లీ టిఆర్ఎస్‌గా మార్చే ఆలోచన ఉందని ఇటీవలే ఓ సందర్భంలో కెటిఆర్ అన్నారు. ఇప్పుడు టిఆర్ఎస్ ఆవిర్భావంతో వారికి షాక్ తగిలినట్లు అయ్యింది. అంతేగాకుండా తండ్రిని, అన్నను ఆమె టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పించారు. ఫాంహౌస్ వీడి కేసీఆర్ బయటకు రాకపోవడాన్ని తీవ్రంగా తప్పుపడుతున్నా. కేసీఆర్ రాజకీయ పరిణితి కోల్పోయారు. ప్రజల కోసం కొట్లాడాల్సిన ప్రతిపక్ష నేత కేసీఆర్ ఎక్కడ?. అధికారం వచ్చాక ఆయన మమకారం కోల్పోయారు. మారిన మరబొమ్మ కేసీఆర్. మాటల మనిషి, మర మనిషి, మారిన మనిషి కేసీఆర్. ఎక్కడ కష్టం వచ్చినా ఆ సారు రారు. గుంట నక్కల, తోడేళ్ల చేతిలో బందీ అయిన మనిషి. అదే మన కేసీఆర్ అయితే పాలమూరు దగ్గర కుర్చీ వేసుకుని మరీ పనులు పూర్తి చేసేవారు. కేసీఆర్ మారతారేమో అని చూశా. ఇళ్లు, భూములు అమ్ముకుని రాష్ట్రం కోసం పోరాటం చేసిన ఉద్యమకారులను ఏం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల మీద కర్రలతో దాడులు చేసిన వారికి పదవులు ఇచ్చారు. ఉద్యమకారులకి మర్యాద ఇచ్చారా?. కేసీఆర్ మారిపోయారు కాబట్టే నేను యుద్ధం చేస్తున్నా. మనకు ప్రాణాలు అడ్డంపెట్టి పోరాడే సైన్యం కావాలి. నేను ఏం తప్పు చేశానని నన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. కాళేశ్వరం మీద మాట్లాడితే సస్పెండ్ చేస్తారా?. అవినీతి చేసిన పందికొక్కులని కేసీఆర్ పక్కన పెట్టుకున్నారు అంటూ విమర్శలు గుప్పించారు.

## మే9న ప్రధాని మోడీ పర్యటన

రాష్ట్రంలో పలు ప్రాజక్టులకు ప్రారంభోత్సవాలు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో వచ్చే నెల 9వ తేదీన పర్యటించనున్నారు. ప్రధాని పర్యటనలో భాగంగా సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించే అవకాశం ఉంది. ఈ పర్యటనలో ప్రధానంగా రాష్ట్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారని తెలుస్తోంది. అలాగే ఇప్పటికే పూర్తయిన కొన్ని ప్రాజెక్టులను జాతికి అంకితం చేసే కార్యక్రమాలు కూడా ఉండే అవకాశముంది. ముఖ్యంగా ఎంఎంటిఎస్ 2ను జాతికి అంకితం చేసే అంశం ఈ పర్యటనలో ప్రధానంగా ఉండొచ్చని సమాచారం. హైదరాబాద్ నగర రవాణా వ్యవస్థను మెరుగుపరిచే ఈ ప్రాజెక్ట్ ప్రజా ప్రయాణానికి కీలకంగా మారనుంది. అలాగే ఎయిమ్స్ బీబీనగర్ ఆస్పత్రిని కూడా జాతికి అంకితం చేసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ ఆస్పత్రి తెలంగాణతో పాటు సమీప రాష్ట్రాల ప్రజలకు కూడా వైద్యసేవల్లో పెద్ద మార్పు తీసుకురానుంది. ఇవే కాకుండా రాష్ట్రంలో పలు జాతీయ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపనలు చేయనున్నారని సమాచారం. రవాణా, కనెక్టివిటీ రంగాల్లో ఈ ప్రాజెక్టులు కీలకమని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ఇక మరో అంశంగా మల్లారెడ్డి యూనివర్సిటీ పర్యటన కూడా ప్రధాని షెడ్యూల్‌లో ఉండొచ్చని చర్చ జరుగుతోంది. అయితే ఇది ఇంకా అధికారికంగా ఖరారు కాలేదని తెలుస్తోంది. ప్రధాని మోదీ పర్యటన తెలంగాణ అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభాలు, రవాణా మౌలిక సదుపాయాల విస్తరణ, ఆరోగ్య రంగంలో కొత్త సదుపాయాలపై కేంద్రీకృతమై ఉండే అవకాశాలు ఉన్నాయి. ప్రధాని అధికారిక షెడ్యూల్ పూర్తిగా ప్రకటించాల్సి ఉంది.

## మరో 47మంది అజ్ఞాత మావోల లొంగుబాటు

గణపతి తదితరులు ఇంకా అజ్ఞతంలోనే ఉన్నారు

తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణలో మావోయిస్టు ఉద్యమం అంతిమదశకు చేరుకోవడంతో మిగిలిన వారు కూడా లొంగుబాట పట్టారు. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మొత్తం 47 మంది అజ్ఞాత మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయి జనజీవన స్రవంతిలో చేరారు. లొంగిపోయిన వారిలో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు, అలాగే దక్షిణ బస్తర్ డివిజనల్ కమిటీకి చెందిన కీలక నేతలు ఉన్నారు. ముఖ్యంగా హేమ్లా ఇతు (అలియాస్ విజ్జా), పోడియం లచ్చు (అలియాస్ మనోజ్) వంటి నాయకులు ఈ జాబితాలో ఉన్నారని డీజీపీ తెలిపారు. లొంగుబాటు సందర్భంగా మావోయిస్టులు భారీగా ఆయుధాలు కూడా అప్పగించారు. మొత్తం 32 ఆయుధాలు, అలాగే 515 తూటాలు పోలీసులకు సమర్పించినట్లు డీజీపీ వెల్లడించారు. వీటిలో ఎకె-47, పలు రకాల రైఫిల్స్‌తో పాటు పిస్టల్స్, రివాల్వర్, మస్కెట్ గన్స్ వంటి వివిధ రకాల ఆయుధాలు ఉన్నాయి.తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పునరావాస విధానం కారణంగా ఈ మావోయిస్టు కేడర్లు లొంగుబాటుకు ముందుకొచ్చారని చెప్పారు. దక్షిణ బస్తర్ డివిజన్ ప్రస్తుతం పూర్తిగా నిర్వీర్య స్థితికి చేరిందని కూడా డీజీపీ వ్యాఖ్యానించారు. లొంగిపోయిన వారిలో ఖఐఉం బెటాలియన్‌కు చెందిన 4 మంది, ఆఐఃూజిఅకు చెందిన 28 మంది, అలాగే 9వ, 30వ ప్లాటూన్‌లకు చెందిన 15 మంది ఉన్నారని వివరించారు. ఇక తెలంగాణకు చెందిన కొంతమంది కీలక మావోయిస్టు నాయకులు ఇంకా అజ్ఞాతంలో ఉన్నారని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. వారిలో లక్ష్మణరావు (గణపతి), పసునూరి నరహరి (సంతోషం), జాడి రత్నాభాయ్ (సుజాత), వార్త శేఖర్ (మంగు) ఉన్నారని పేర్కొన్నారు. వీరిని కూడా లొంగిపోవాలని డీజీపీ విజ్ఞప్తి చేశారు. మావోయిస్టు ఉద్యమంపై తెలంగాణలో భద్రతా బలగాల చర్యలు మరింత ప్రభావం చూపుతున్నాయని డీజీపీ తెలిపారు. నజీవన స్రవంతిలో చేరి తెలంగాణ ప్రభుత్వ లొంగుబాటు, పునరావాస విధానం ద్వారా లభించే అన్ని ప్రయోజనాలను పొందాలని డీజీపీ విజ్ఞప్తి చేశారు. గత రెండేళ్లలో తెలంగాణ పోలీసుల సమర్థవంతమైన పనితీరు వల్ల మొత్తం 818 మంది మావోయిస్టులు లొంగిపోగా, వారి నుంచి 334 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తున్న మెరుగైన పునరావాస ప్యాకేజీలు, పోలీసులు సాగిస్తున్న అవగాహన కార్యక్రమాల వల్ల అడవి బాట పట్టిన వారు తిరిగి ఇంటికి చేరుకుంటున్నారని చెప్పుకొచ్చారు.

## బిఆర్ఎస్ ఉండి అవినీతిలో భాగస్వామ్యం

ఇప్పుడు నీతి పలుకులు పలికితే ప్రజలు నమ్మరు

సిఎం రేవంత్‌ను విమర్శిస్తే ఓట్లు రాలవు

కవిత పార్టీపై ఎంపి చామల విమర్శలు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే కవిత బయటకు వచ్చి పార్టీ పెట్టి ఉంటే ప్రజల్లో మంచి ఆదరణ వచ్చేదని కాంగ్రెస్ భువనగిరి లోక్‌సభ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి చెప్పుకొచ్చారు. అధికారంలో ఉండగా అవినీతిలో భాగస్వామ్యం అయిన కవిత ఇప్పుడు పార్టీ పెట్టి ప్రజలను ఎలా నమ్మిస్తామని అనుకుంటున్నారని ప్రశ్నించారు. కల్వకుంట్ల కవిత కొత్త పార్టీపై ఎంపి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ పెట్టినందుకు ఆమెకు ధన్యవాదాలు తెలిపారు. అమ్మగా జేబులు చూసి కాదని.. కడుపు చూసి పాలిస్తానని కవిత చెప్పారని ప్రస్తావించారు. శనివారం హైదరాబాద్ లో కిరణ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు జేబులు చూసి పరిపాలించారని కవిత చెప్పారని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో గతంలో టీఆర్ఎస్‌ను ఏర్పాటు చేశారని ప్రస్తావించారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో తెలంగాణను కేసీఆర్ హయాంలో దోపిడీ చేశారని ఎంపీ చామల ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలోని పదేళ్లు కవిత ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. పంచుకునే వాటాల్లో తేడాలు వచ్చి ఆమె బయటకు వచ్చారని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని అన్నారు. కవిత ఇప్పుడు బయటకు వచ్చి సీఎం, సీఎం అని నినాదాలు చేయించుకుంటున్నారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డిని కర్కోటకుడు, హిట్లర్ అంటే కవితకు మార్కులు పడవని ఆక్షేపించారు. రేవంత్‌రెడ్డి రైతు రుణమాఫీ, ఫ్యూచర్ సిటీ, ఉద్యోగాలు, మూసీ ప్రక్షాళన చేస్తున్నందుకు కర్కోటకుడు అయ్యారా...? అని ఫైర్ అయ్యారు. కవిత పార్టీ పెట్టుకోవచ్చని, పోరాటం చేయొచ్చని, ప్రజల్లోకి వెళ్లవచ్చని తెలిపారు. తెలంగాణను దోచుకోవడానికే ఆమె సీఎం కావాలని అంటున్నారా..? అని నిలదీశారు. కవిత నిర్మాణాత్మక రాజకీయాలు చేస్తే స్వాగతిస్తామని తెలిపారు. ఆమె తెల్లకాగితం కాదని.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎంపీగా, ఎమ్మెల్సీగా పని చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలను కవిత తప్పుదోవ పట్టిస్తున్నారని.. తెలంగాణ ప్రజలు ఆమెను నమ్మరని కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు.



## మే 5నుంచి బెంగాల్లో మహిళలకు స్వేచ్ఛ

రాత్రి ఒంటిగంట తరవాత కూడా స్వేచ్ఛగా రావచ్చు

ఎన్నికల ప్రచారంలో కేంద్రహోంమంత్రి అమిత్ షా

కోల్‌కతా, అక్షరకలం ప్రతినిధి

:ప్రస్తుతం బెంగాలీ మహిళలు భయంతో జీవిస్తున్నారని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. మహిళలు సాయంత్రం ఏడు తర్వాత బయటికి రావొద్దంటూ మమతా బెనర్జీ గతంలో చేసిన వ్యాఖ్యలను అమిత్ షా విమర్శించారు. మే ఐదో తేదీ తర్వాతి నుంచి పశ్చిమ బెంగాల్ మహిళలు రాత్రి ఒంటిగంట తర్వాత కూడా భయం లేకుండా రోడ్లపై తిరగొచ్చని అమిత్ షా పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని పూర్బ బర్ధమాన్ జిల్లాలోని జమాల్‌పూర్ గ్రామంలో జరిగిన ఎన్నికల ర్యాలీలో అమిత్ షా పాల్గొన్నారు. రాష్ట్రంలో మహిళల భద్రత విషయంలో విఫలమయ్యారని ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై విమర్శలు గుప్పించారు. 'ఒక మహిళా ముఖ్యమంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైన పాలనకు సంకేతమా?' అని ప్రశ్నించారు. భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్న అన్ని రాష్ట్రాల్లోనూ మహిళలు ధైర్యంగా ఉన్నారని, మే 5 తర్వాత బెంగాలీ మహిళల పరిస్థితి కూడా మెరుగుపడుతుందని అన్నారు. తల్లులు, సోదరీమణుల వైపు దురుద్దేశంతో చూసేందుకు ఏ దుండగుడు సాహసించినా, వారిని జైలులో



పెడతామని భారతీయ జనతా పార్టీ హామీ ఇస్తుందన్నారు. గత పదిహేను సంవత్సరాల మమతా బెనర్జీ పాలనలో, అత్యధికంగా నష్టపోయిన వారు మన తల్లులు, సోదరీమణులే. బెంగాల్‌లో మహిళలపై ఎన్నో హింసాత్మక ఘటనల జరిగాయి. మహిళలు రాత్రి 7 గంటల తర్వాత ఇళ్ల నుంచి బయటకు రాకూడదని దీదీ అంటున్నారు. నేను మీకు చెప్పేదేమిటంటే.. 5వ తేదీ తర్వాత, యువతులు రాత్రి 1 గంట తర్వాత కూడా బయటకు రాగలరు. ఏ దుండగుడూ ఆమె వైపు చూడటానికి కూడా సాహసించడని అమిత్ షా హామీనిచ్చారు.

# అభినయాల తారకి.. అక్షర నీరాజనం..



చారడేసి కళ్లు.. వంకీల జుట్టు.. అన్నింటికి మించిన అభినయం.. ఆమెను గొప్పనటిని చేశాయి. వెండితెరపై వెలుగొందిన తార.. కృష్ణుడు అంటే ఎన్టీఆర్ ఎలాగో, సత్యభామ అంటే జమునే మన మదిలో మెదులుతారు. మిస్సమ్మ చిత్రంలో అమాయకత్వం.. పండంటికాపురంలో రాణీ మాలినీదేవి.. మూగమనసులలో గౌరమ్మ.. గుండమ్మ కథలో పెంకిపిల్ల.. ఇలా అనేక పాత్రలు ఆమె అద్భుత అభినయానికి అద్దంపడతాయి. నాటితరం తెలుగు ప్రేక్షకుల్లో ఆమె అభిమానులు అనేకమంది.. ఆమె స్టయిల్‌ను ఫాలో అయిన నాటి మహిళలు ఎందరో.. తెలుగు చిత్ర పరిశ్రమలో కథానాయకులుగా రాణించినవాళ్లు ఎంతోమంది ఉన్నారు. అందులో కొందరు మాత్రమే తమదైన కళా ప్రతిభను ప్రదర్శించి, తమకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. అలాంటి నటీమణుల్లో మణిపూస జమున. ఆమె మాతృభాష తెలుగు కాకపోయినా, తెలుగింటి అమ్మాయిగా ప్రేక్షకుల మదిలో స్థిరస్థాయిగా నిలిచిపోయారు.తండ్రి వ్యాపారరీత్యా మకాం దుగ్గిరాలకు మార్చారు. అక్కడే జమున హైస్కూలు విద్యాభ్యాసం మొదలైంది. చదువులోనే కాదు.. ఆటపాటల్లోనూ జమున ఫస్టే. అంతరజిల్లా పాటల పోటీల్లో జమునకు ప్రథమ బహుమతి వచ్చింది. అప్పటి



నుంచీ నటన, గానం, సంగీతంపై ఆమె మక్కువ ఏర్పడింది. 'ఛలో ఢిల్లీ' నాటకంలో వసుంధర పాత్ర పోషించారు. అప్పట్లో కమ్యూనిస్టుల ప్రాభవం.. ప్రజానాట్యమండలిగా వర్ధిల్లుతున్న దశ. ఆ సమయంలో గరికపాటి రాజారావుగారు జమునతో 'మా భూమి' నాటకంలో కమల చెల్లెలుగా కీలకపాత్ర వేయించారు. ఆమె నటనను చూసి, సినీ పరిశ్రమకూ రాజారావుగారే పరిచయం చేశారు. బుర్రకథ పితామహుడు నాజర్ ఆధ్వర్యంలో జమున శిక్షణ తీసుకొన్నారు. సంగీతం అంటే జమునకు మక్కువ. చిన్నప్పుడే హార్మోనియం, వీణ నేర్చుకొన్నారు.

### సినీ అరంగేట్రం..

దుగ్గిరాలకు చెందిన శ్రీమన్నారాయణకు చిత్రసీమతో అనుబంధం ఉంది. ఆయన కొన్ని చిత్రాల్లో నటించారు. ఆయన సిఫార్సు మేర 'జై వీర భేతాళ' అనే జానపద చిత్రంలో కథానాయికగా జమునకు అవకాశం వచ్చింది. అందులో గుమ్మడి కథానాయకుడు. స్కూలు ఫైనల్ పరీక్షల్ని సైతం పక్కన పెట్టి, అమ్మానాన్నలతో మద్రాస్ బయల్దేరింది జమున. 'జై వీర భేతాళ'లో మంచి వేషమే. ఈ సినిమాతో కెరీర్ మలుపు తిరుగుతుందనుకున్నారు జమున. కానీ దురదృష్టవశాత్తూ ఆ చిత్రం మధ్యలోనే ఆగిపోయింది. అయితే.. జమున నిరాశ పడలేదు. ఆ విషయం ఆమె ఎక్కడా ప్రస్తావించేవారు కాదు. ఆ వెంటనే ప్రజానాట్యమండలికి చెందిన గరికపాటి రాజారావు నిర్మించిన 'పుట్టిల్లు'లో ఛాన్స్ వచ్చింది. ఈ సినిమా సెట్స్‌పై ఉండగానే 'వద్దంటే డబ్బు' ఆఫర్ వచ్చింది. అయితే ఈ రెండు చిత్రాలూ బాక్సాఫీసు దగ్గర బోల్తా పడ్డాయి. తొలి సినిమా ఆగిపోవడం, రెండు చిత్రాలు ఫ్లాప్ అవ్వడంతో జమున కెరీర్ ఏమవుతుందోనని అనుకున్నారు. కానీ 'మా గోపీ' చిత్రం ఆర్థికంగా విజయం సాధించడంతో పాటు జమునకూ మంచిపేరు తెచ్చింది. 'నిరుపేదలు', 'మిస్సమ్మ', 'వదిన గారి గాజులు', 'అంతా మనవాళ్లే' ఇలా వరుస విజయాలతో జమున చిత్రసీమలో ఒక వెలుగు వెలిగారు. ఏ పాత్రకైనా జమున సరితూగుతుందన్న గుర్తింపు తెచ్చుకొన్నారు. 'దొంగరాముడు', 'తెనాలి రామకృష్ణ', 'మూగ నోము', 'రాము', 'బొబ్బిలి యుద్ధం', 'నాదీ ఆడజన్మే', 'పూల రంగడు', 'రాముడు – భీముడు'... ఇలా ఒకటా రెండా, పదుల సంఖ్యలో సినిమాలన్నీ సూపర్ డూపర్ హిట్ అయ్యాయి. అన్నపూర్ణ, జగపతి, సురేశ్ ప్రొడక్షన్స్ వంటి పెద్ద సంస్థలన్నింటిలోనూ జమున చిత్రాలు చాలానే చేశారు. ఎన్టీఆర్‌తో ఏకంగా 31 చిత్రాల్లో జమున కథానాయికగా నటించారు. దాదాపు అవన్నీ హిట్లే. అన్నింట్లోనూ రకరకాల పాత్రలు చేయడం వైవిధ్యభరితంగా జమున పేరొందారు. అలా జమున కెరీర్ నాన్‌స్టాప్‌గా దూసుకుపోయిందనే చెప్పాలి.

### పదేళ్లుగా కథనాయికగా..

కథానాయికగా పదేళ్లు చిత్రసీమలో ఉండడం ఓ అరుదైన ఘనత. దానికి కారణం.. విభిన్నమైన పాత్రలు, విలక్షణమైన నటన. అల్లరి అమ్మాయిగా, పొగరుబోతు గృహిణిగా, అమాయకపు ఇల్లాలిగా ఇలా అన్ని పార్శ్వాలూ పలికించారు. సత్యభామ పాత్రలకు ఆమెదే పేటెంట్. సత్యభామ పాత్రని ఎలా చేయాలో భావి తరాలకు ఆమె ఓ పాఠం నేర్పించి వెళ్లారు. 'వినాయక చవితి'లో తొలిసారి సత్యభామ అవతారం ఎత్తారు జమున. అందులో ఆ పాత్ర సాత్వికంగానే ఉంటుంది. 'శ్రీకృష్ణ తులాభారం'లో మాత్రం సత్యభామగా జమున విశ్వరూపం చూడొచ్చు. 'సత్యభామ పాత్రని నువ్వు చేయలేవు..' అని హితులు, శ్రేయోభిలాషులు ఆమెను వెనక్కిలాగే ప్రయత్నం చేస్తే ఓ ఛాలెంజ్‌గా స్వీకరించి, ఆ పాత్రని రక్తికట్టించారు. అప్పటి నుంచీ.. సత్యభామ పాత్రంటే జమున గుర్తుకురావడం పరిపాటి. 'పండంటి కాపురం'లో రాణీ మాలినీదేవి.. పాత్ర జమున కెరీర్‌లో మరో కలికితురాయి.

### ట్రెండ్ ఫాలోయర్..

పెద్దింటి అమ్మాయిగా రాణీమాలినీ దేవిగా ఆమె చూపించిన దర్పం.. ఇంకెవ్వరికీ సాటి రాదు. జమున కట్టు బొట్టు కూడా కొత్తగా కనిపిస్తాయి. ఆమె కళ్లకు పెట్టుకునే కాటుక దగ్గర నుంచి, ఆమె చీర కట్టుకూ అప్పట్లో ఎంతోమంది అభిమానులు. 'జమున చీరలొచ్చారు' అంటూ వస్త్ర దుకాణాల దగ్గర బోర్డులు పెట్టేవారంటే.. ఆ రోజుల్లో జమున క్రేజ్‌ని ఎంతుందో అర్థం చేసుకోవొచ్చు. ఆమె స్టయిల్‌ను హావభావాలతో సహా నాటి మహిళలు ఫాలో అయ్యేవారంటే అతిశయోక్తి కాదు.



ఆమె మాట తీరు, ఆ దర్పం అన్నీ ఆమె అభిమానులు చాలామంది అనుకరించేవారు.

### ఇష్టాయిష్టాలు..

జమునకు కుక్కలంటే చాలా ఇష్టం. ఆమె ఇంట్లో ఎప్పుడూ ఓ అరడజను బుజ్జి కుక్కలు తిరుగుతూ ఉంటాయి. దాదాపు తన జీవిత కాలంలో దాదాపుగా వంద కుక్కపిల్లల్ని పెంచుకొన్నారావిడ. ఆమెకు వెన్న, మీగడ అంటే ఎంతో ఇష్టం. తన స్నేహితుల దగ్గరికి ఆమె ఎప్పుడు వచ్చినా.. వారు ఆమె దగ్గరికి వచ్చినా వెన్న, మీగడ తీసుకుని వస్తారు. ఆమెకు అవి అంటే అత్యంత ప్రీతిపాత్రం.

### విభేదాలు..సర్దుబాట్లు..

'భూకైలాస్' చిత్రం షూటింగ్‌లో జరిగిన ఓ సంఘటన కారణంగా ఎన్టీఆర్, ఏయన్నార్ జమునతో కలసి నటించకూడదని నిర్ణయించుకొన్నారు. ఆ తర్వాత మూడేళ్ల పాటు వీరి ముగ్గురి మధ్య మాటలే లేవు. 'గుండమ్మ కథ' చిత్రంతో వీరి మధ్య రాజీ కుదిరింది. ఎన్టీఆర్, ఏయన్నార్, జమున లను ఒకచోట కూర్చో బెట్టి రాజీ కుదిర్చింది చక్రపాణి. అక్కినేని సరసన గుండమ్మ కథ చిత్రంలో నటించిన జమున ఈ ఒప్పందంలో భాగంగా నందమూరితో 'గులేబకావలి కథ' చిత్రంలో నటించారు. అలాగే అక్కాచెల్లెళ్లలా ఉండే సావిత్రితో కూడా ఎవరో గిట్టనివాళ్లు తగాదాపెట్టారని, ఏడాదిపాటు మాట్లాడుకోలేదనీ, ఆ తర్వాత మళ్లీ కలిసిపోయామని జమున ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. అలాగే తమిళ చిత్రసీమలో జయలలితతోనూ రిహార్సల్స్ సందర్భంలో గొడవపడినా, ఆమె నటన చూసి, ఫిదా అయినట్లు జమున ఒక సందర్భంలో చెప్పారు.

### కొత్త హీరోలతోనూ..

హీరోయిన్‌గా అగ్ర స్థానంలో ఉన్న తరుణంలో కూడా కొత్త హీరోల సరసన నటించడానికి జమున అభ్యంతరం చెప్పేవారు కాదు. కైకాల సత్యనారాయణ తొలి చిత్రం 'సిపాయి కూతురు'లో జమునే హీరోయిన్. అలాగే రమణమూర్తి తొలి చిత్రం 'ఎమ్మెల్యే'లో కూడా జమున కథానాయికగా నటించారు. అలాగే హరినాథ్ తొలిచిత్రం 'మా ఇంటి మహలక్ష్మి'లో జమునే కథానాయిక. వీరి తర్వాత తరంలో కృష్ణంరాజు విలన్ వేషాల నుంచి హీరో పాత్రలు వేయడం మొదలుపెట్టినప్పుడు ఆయన సరసనా జమున నటించారు. సాధారణంగా హీరోయిన్లకు కెరీర్ చాలా తక్కువ. నిత్యం పోటీని ఎదుర్కొంటూ కొంతకాలం తర్వాత తెర మరుగవుతుంటారు. కానీ జమున విషయం అలా కాదు. ఎన్టీఆర్, ఏయన్నార్‌తో ప్రారంభించి, తర్వాతి తరం హీరోలు కృష్ణ, శోభన్‌బాబు, కృష్ణంరాజు, రామకృష్ణతో కూడా ఆమె నటించారు. హాస్య చిత్రాల కథానాయకుడు చలం సరసన 'మట్టిలో మాణిక్యం' సినిమాలో జమున హీరోయిన్‌గా నటించడం ఆ రోజుల్లో సంచలనం. దాదాపు పాతికేళ్లు హీరోయిన్‌గా కొనసాగి, జమున చరిత్ర సృష్టించారు.

### ఆ పాట నాడు గొప్ప క్రేజ్..

ఎన్టీఆర్, కృష్ణ హీరోలుగా నటించిన 'దేవుడు చేసిన మనుషులు' చిత్రంలో 'తొలిసారి నిన్ను చూశాను నేను' పాటలో జమున ఇచ్చిన అప్పియరెన్స్ అప్పట్లో పెద్ద క్రేజ్. అందులో హీరో అమ్మాయిలతో ఎక్కువగా తిరుగుతుంటాడు. అలాంటి క్యారెక్టర్ పక్కన ఎందుకు చేశావంటూ జమున విమర్శలు సైతం ఎదుర్కొన్నారు. ఆ సమయంలో కృష్ణ, జమున 'మమత' చిత్రంలో కలసి నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ కొడైకెనాల్‌లో జరుగుతున్నప్పుడు 'దేవుడు చేసిన మనుషులు' చిత్రం పాటలో నటించమని కృష్ణ అడిగితే జమున కాదనలేకపోయారని ఒక సందర్భంలో ఆమె చెప్పారు.

### బహుభాషా నటి..

జమున కన్నడ అమ్మాయి అయినా.. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో కూడా నటించారు. ఆ చిత్రాలు కూడా ఘన విజయాలందుకున్నాయి. తమిళ మహానటులు ఎంజీఆర్, శివాజీ గణేశన్, జెమినీ గణేశన్ వంటి వారితో జమున నటించి, ఆకట్టుకున్నారు. 'పణం పడుత్తుం పాడు' (1954), చిత్రంతో కోలీవుడ్‌కు పరిచయమయ్యారు. 'మిస్సియమ్మ(మిస్సమ్మ)', తెనాలి రామన్, తంగమలై రహస్యం, తిరుట్టు రామన్, నాళయతీర్పు వంటి పలు విజయవంతమైన చిత్రాలు జమున నటించినవే. క్యారెక్టర్ నటిగా 'తూంగాదే తంబి తూంగాదే' చిత్రంలో కమల్‌హాసన్‌కు తల్లిగా నటించారు. అప్పట్లో తమిళ పరిశ్రమలో హీరోలకు సమానంగా పారితోషికం పొందిన సావిత్రి తర్వాత ఆ స్థాయిలో అందుకున్న నటి జమునే.

మూడేళ్ల పాటు ఇద్దరు అగ్ర హీరోలు జమునని దూరం పెట్టారు. ఆ సమయంలో జమున బాలీవుడ్‌పై దృష్టి పెట్టారు. అక్కడ 12 చిత్రాల్లో నటించారు. 'మిలన్' చిత్రం ఆమెకు ఎంతో పేరు తీసుకొచ్చింది. ఈ సినిమాకు ఫిల్మ్‌ఫేర్ అవార్డు వచ్చింది. అప్పుడే చాలామంది ముంబైకి మకాం మార్చేయమని జమునకు సలహా ఇచ్చారు. అందుకు ఆమె సమ్మతించలేదు. తెలుగు చితస్రీమని వదల్లేదు. 'గుండమ్మ కథ'తో జమున హవా మళ్లీ మొదలైంది. కథానాయికగా కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే తిరుపతిలో జువాలజీ లెక్చరర్‌గా పనిచేస్తున్న రమణారావుని వివాహం చేసుకొన్నారు జమున. పెళ్లి తరవాత కూడా పదేళ్ల పాటు కథానాయికగా అగ్ర స్థానంలోనే ఉన్నారు. అందుకు భర్త సహకారం చాలా ఉందని ఆమె ఒక సందర్భంలో చెప్పారు. ఆ తరవాత కొడుకు వంశీకృష్ణ, కూతురు స్రవంతి పుట్టారు. అటు పిల్లల్ని చూసుకొంటూ, ఇంటి వ్యవహారాలు చక్కబెట్టుకొంటూ, సినిమాల్లోనూ జమున రాణించారు.

### నా కూతుర్ని చూసి గర్వపడుతుంటా!




స్రవంతి ప్రపంచస్థాయి కళాకారిణిగా రాణిస్తుంది. అమ్మగా ఇంతకంటే సంతోషం ఏం కావాలి? ఐ లవ్ హర్. మనవడూ అమ్మ దారిలోనే గుర్తింపు తెచ్చుకుంటున్నాడు అని ఆమె కూతురు, మనవడు గురించి సగర్వంగా చెబుతారామె.

### కలకాలం కళాకారిణిగా..



కళాకారుల సమాఖ్య అధ్యక్షురాలిగా ఎనలేని సేవలు చేశారు జమున. రాష్ట్రమంతా తిరిగి పదివేల మంది కళాకారుల వివరాలు సేకరించారు. వాళ్లకు ఇళ్లస్థలాలు మంజూరు చేయడంలో కృషి చేశారు. కొన్ని కాలనీలకు 'జమున' పేరు పెట్టడం ఆమె కృషికి నిదర్శనం.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ప్రజాప్రతినిధులకు జీతాలు ఎందుకు ?

**ఉద్యోగుల బకాయిలు ఆరువేల కోట్లకు పైగా చెల్లించాల్సి ఉందని కేబినేట్ భేటీలో చర్చకు వచ్చింది. గత పదేళ్ల కెసిఆర్ పాలనలో, ఇప్పుడు రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో ఇవి అలాగే ఉండిపోయాయి. ఇంకా పెరిగి పోతున్నాయి. అయినా చీమకుట్టినట్లుగా లేదు. ఉచిత పథకాలకు, దుబారా ఖర్చలుకు వెనకాడని ప్రభుత్వం ఉద్యోగుల విషయంలో మాత్రం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోంది. మంత్రులు, ఎమ్మెల్యలే జీతాల్లో 50శాత ఇప్పడు వీరికి చెల్లిస్తామని, వందరోజుల్లోగా బకాయిలు పూర్తిగాచెల్లిస్తామని మంత్రులు చెప్ప కొచ్చారు. అసలు మంత్రులు, ఎమ్మెల్యేలకు జీతాలు ఎందుకు? లక్షల్లో వారికి ఎందుకు చెల్లించాలి. ఎందుకు వారికి పెన్షన్లు చెల్లించాలన్నది ఆలోచించాలి. మందు వారి జీతాలను మొత్తంగానే ఆపేయాలి. పెన్షన్లను రద్దు చేయాలి. ప్రజాప్రతినిధులకు లక్షల్లో జీతాలు ఎందుకు? పేరున్న, డబ్బున్న వారు కూడా ఇప్పటికీ పెన్షన్లు పొందుతుననారు. ఎన్నికల సమయంలో ఉచితానుచితాలు మరచి ఎప్పటి కప్పుడు ఆకర్షణీయ పథకాలను గుప్పిస్తున్నారు.**

అధికారంలో లేన్నప్పుడు ఉచితాల గురించి విమర్శించినవారే, తీరా అధికారంలోకివస్తే అదే ఓటర్లను ఆకట్టుకునేందుకు ఉచిత పథకాలను ఏకరువు పెడుతున్నారు. ఎన్నికల్లో విపరీతంగా డబ్బులు పంచి పెడుతున్నారు. అభివృద్ధిని పక్కనపెట్టి ఎన్నికల్లో ప్రయోజనం పొందడాని కన్నట్లు ఉచితాల మీద ఉచితాలు ప్రకటిస్తున్నారు. వీటివలన పేదలకు చెప్పుకోదగిన శాశ్వత ప్రయోజనం దక్కదు సరికదా, అత్యవసరంగా లాభపడేది పార్టీలు మాత్రమే. ప్రభుత్వాలు ఆర్థికంగా దివాలా కొడుతున్నాయి. జీతాలు ఇవ్వాలంటే మళ్ళీ అప్పులకు దేబిరించాల్సి వస్తోంది. ఉచిత పథకాలతో ప్రజలు సోమరులుగా మారి, పనిచేయడానికి ముందుకు రారని సుప్రీంకోర్టు చేసిన హెచ్చరికను ఎవరూ పట్టించు కున్నట్లు లేదు. అత్యున్నత ధర్మాసనం వ్యాఖ్యలను కూడా సీరియస్‌గా తీసుకోవడం లేదు. ప్రజల బతుకులు బాగుపడే శాశ్వత ఆలోచన చేయడమే ప్రభుత్వ కర్తవ్యం కావాలి. ప్రస్తుత పరిస్థితులలో ఓటు కొనుక్కోకూడదు. ఓటు అమ్ముకోకూడదు అని చెబితే వినే వారెవరూ లేరు. దీనికితోడు ఉచిత పథకాలు రాష్ట్రాల, దేశ ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేస్తున్నా.. అధికారంలో ఉన్నవారు పట్టించుకోవడం లేదు. రాష్ట్రాలు ఆర్థికంగా దివాళా తీస్తున్నా, జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉన్నా పట్టించుకోవడం లేదు. తెలంగాణలో ఇప్పుడు జీతాలు కూడా అప్పులు చేసి ఇవ్వాల్సి వస్తోంది.అధికారంలో ఉండగా తెలంగాణను అప్పుల్లో ముంచిన బిఆర్‌ఎస్ ఇప్పుడు విపక్షంలో ఉంటూ..మరిన్ని ఉచితపథకాల గురించి డిమాండ్ చేస్తున్నారు. తులం బంగారం ఇచ్చారా.. రైతుబంధు వేశారా..పెన్షన్లు నాలుగు వేలు ఇచ్చారా అంటూ నిలదీస్తున్నారు. గురుకులాలు అధ్వానంగా మారడానికి కాంగ్రెస్ కారణమన్నారు. నిజానికి గురుకులాలను లేదా హాస్టళ్లను ఒక్క గొడుగు కిందకు తీసుకుని రావాల్సి ఉంది. విద్య, వైద్యాలకు ఖర్చు చేయకుండా ఉచిత పథకాలకు చేస్తున్న ఖర్చులను వెంటనే ఆపకపోతే జీతాలు ఇవ్వలేరని తేలుతుంది. పెన్షనర్ల బకాయిలు చెల్లించడం లేదు. ఆర్టీసీ సమ్మెకు డబ్బులే కారణం. డబ్బులు ఇవ్వలేక, వారికి చెల్లింపులు చేయలేక,మహాలక్ష్మి పథకంతో దివాళా తీయిస్తూ, ఇవాళ ఆర్టీసీ సమ్మెలో ఓ కార్మికుడిని బలి తీసుకు న్నారు. శంకర్ గౌడ్ మృతి నిజానికి తీవ్ర విషాదం. తెలంగాణ ఉద్యమంలో కూడా ఇలాగే ఆత్మహత్య ల కు కాంగ్రెస్ కారణమయ్యింది. ముందుగా ఆర్టీసీ సమస్యను తేల్చాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ఎపిలో జగన్ కూడా ఇదే తరహాలో బటన్ నొక్కుడు పథకాలతో దివాళా తీయించారు. చంద్రబాబు కూడా చేతిక ఎముక లేదన్నట్లుగా పథకాలను అందిస్తున్నారు. ఈ పథకాలు కొంపముంచుతున్నా ,రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ఉచితాల పంపిణీలపై రాజకీయ నాయకులకు కనువిప్పు కావాలి. ప్రభుత్వం ద్వారా అన్నీ ఉచితంగా పొందాలనే మనస్తత్వం కారణంగా దేశంలో అభివృద్ధి కుంటుపడిపోతోంది. ఉచిత పథకాలకి ఖజానా ఖాళీ అయిపోతోంది. దానిని నింపడానికి మళ్ళీ అప్పులు. ఈ పద్ధతి ఏ ప్రభుత్వానికీ మంచింది కాదు. లక్షల కోట్లు అప్పులు తెచ్చి, వడ్డీలు కట్టలేక, ఉద్యోగుల జీతాలు కూడా భారమై ప్రభుత్వాలు నవ్వుల పాలవుతున్నాయి. జీతాలు కూడా చెల్లించ లేనప్పుడు మళ్లీ జనం నుంచే వసూలు చేయాలి. ఉచితాల పంపిణీ వలన జనంలో పేదరికం తగ్గిపోయిందని చెప్పడం అలవాటు చేసుకున్నారు. ముఖ్యంగా అధికారంలోకి రావడానికి అనేక విధాలుగా ఉచిత పథకాలపై హామీలు గుప్పిస్తూ, తీరా అధికారంలోకి వచ్చాక చేతులెత్తేయడం పరిపాటిగా మారింది. దీనిపై సుప్రీం ధర్మాసనం గట్టిగానే హెచ్చరించినా పట్టింపు లేదు. ఉచిత రేషన్, ఉచిత గ్యాస్, ఉచిత



ఇల్లు, ఉచిత బియ్యం, ఉచితంగా పెన్షన్ వంటివన్నీ ఖజానాను దివాళా తీయిస్తున్నాయి. ఎన్నికల సంఘం కూడా దీనిపై దృష్టి సారించాలి. సంక్షేమం అవసరమే కానీ మోతాదు మించకుండా చూసుకోవడం మంచి పద్ధతి. ఉచితాలను అమలు చేస్తే ఎక్స్ ప్రెస్ వేలు, విమానాశ్రయాలు, రక్షణ కారిడార్లను నిర్మించచుకోలేం. విద్య, వైద్యం అందించలేం. ఉచితాల విషయమై రాజ్యాంగపరంగా నిషేధాలు విధించడం అవసరమేమో ఆలోచించాలి. భారతదేశ ఆర్థిక పరిస్థితిని ఆందోళనకర స్థాయికి తీసుకెళ్తాయని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. తెలంగాణ, ఎపిల అభివృద్ధికి ఉచిత పథకాలే అడ్డంకిగా మారాయి. తక్షణం వాటిని నివారించడంతో పాటు. ఈ బాధ్యతను కేంద్రప్రభుత్వమే తీసుకోవాలి. జీతాల చెల్లింపు లాంటి రోజువారీ కార్యక్రమాలను ఆపరాదు. అందుకోసం ముందుగా ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఎంపిల జీతభత్యాలను నిలిపివేసే పథకంతో ప్రారంభిస్తే మంచిది.

# నిధుల్లేక నీరసం

## ముందుకు సాగని సాగునీటి ప్రాజెక్టుల పనులు ఐదేళ్లలో కేటాయింపులు ఘనం..ఖర్చు స్వల్పమే

**: రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం నిర్దేశించుకున్న లక్ష్యాన్ని ప్రభుత్వం విస్మరించింది. తమ పార్టీ అధికారంలోకి రాగానే ప్రాధాన్యతా క్రమంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని చెప్పిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక సాగునీటి ప్రాజెక్టులన్నిటినీ అటకెక్కించారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం నుండి కరువు ప్రాంతాలకు జలకళను పంచే హంద్రీనీవా సుజల స్రవంతి, గాలేరు నగరి స్రవంతి, రాయలసీమ ఎత్తిపోతల పథకం, వెలిగొండ ప్రాజెక్టు, పల్నాడు కరువు నివారణ ప్రాజెక్టు, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ఇలా ప్రతి ప్రాజెక్టు నిర్మాణం ఈ ఐదేళ్లకాలంలో నిధుల్లేక నీరసించిపోయాయి. బడ్జెట్ కేటాయింపుల్లో రూ.61,573 కోట్లు చూపినా.. రూ.33 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు లెక్కలు తెలుపుతున్నాయి. తాము అధికారంలోకి రాగానే పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ ఇచ్చి ప్రాజెక్టును సత్వరం పూర్తి చేస్తామని చెప్పినప్పటికీ చేసింది లేదు. పునరావాసానికి నిధులివ్వని కేంద్రాన్ని నిలదీసింది లేదు. రెండు దశలుగా నిర్మాణాన్ని పూర్తి చేస్తామని చెప్పిన ప్రభుత్వం మొదటి దశకు సంబంధించి 41.15 మీటర్లు వరకూ వుండే పునరావాసానికి కూడా నిధులివ్వలేదు. 2019 నాటికి పూర్తి చేస్తామని టిడిపి ప్రభుత్వం చెబితే, 2021 నాటికి పూర్తి చేస్తామని వైసిపి ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటనలు చేసినా.. 2026 నాటికి గానీ మొదటి దశ పనులు పూర్తికావని కేంద్ర ప్రభుత్వం ఏకంగా పార్లమెంటులో ప్రకటన చేసింది.**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పోలవరం ప్రాజెక్టును అటకెక్కించి నట్లే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాల్సిన ప్రాజెక్టులన్నింటినీ నిలిపేసింది. అలాగే వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి రెండు టన్నెల్ నిర్మాణాలు పూర్తయినా పునరావాసానికి సంబంధించి భూసేకరణ కోసం రూ.1,100 కోట్లు చెల్లించక పోవడంతో నీరు ఎప్పుడు వస్తుందనేది ప్రశ్నార్థకంగా మారింది. ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన ప్రాజెక్టు పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజె క్టును అటకెక్కించేశారు. హంద్రీనీవా ప్రాజెక్టుకు సంబంధించి రెండో దశ విస్తరణ పనులను ప్రారంభించ కుండా కాంట్రాక్టరు మొండికేశారు. పనులు చేస్తే బిల్లులు రావనే కారణంతో చాలా పనులకు టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు పనులు చేయని పరిస్థితి వుంది. కొత్త ప్రాజెక్టులను అటకెక్కిం చడమే కాదు..



వున్న ప్రాజెక్టుల నిర్వహణకు నిధులివ్వలేదు. అలాగే పులిచింతల ప్రాజెక్టు, పింఛా డ్యామ్, అన్నమయ్య, గుండ్లకమ్మ తదితర ప్రాజెక్టులు ధ్వంసమయ్యాయి. సాగునీటి ప్రాజెక్టులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ‘కొల్లేరు’పై కల్లబొల్లి మాటలు !

## ప్రజలను మోసగిస్తున్న అధికార, ప్రతిపక్ష పార్టీలు


: కొల్లేరు ప్రజలను మరోసారి మోసగించేందుకు అధికార, ప్రతిపక్ష పార్టీలు సిద్ధమయ్యాయి. ఓట్ల కోసం నిస్సిగ్గుగా మాయమాటలు చెబుతున్నాయి. కొల్లేరును మూడో కాంటూరుకు కుదిస్తామని, అక్కడి ప్రజలను ఆదుకుంటామని చెప్పి మళ్లీ హామీలు గుప్పిస్తున్నాయి. కొల్లేరు ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపకుండా వంచించడంలో ప్రధాన ముద్దాయి బిజెపినే. పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న ఆ పార్టీకి కాంటూరు కుదింపు ఏమంత కష్టం కాదు. మాతోనే కొల్లేరు సమస్య పరిష్కారమంటూ కైకలూరు బిజెపి అభ్యర్థి మళ్లీ చెప్తుండడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొల్లేరు ప్రాంతం 77 వేల ఎకరాల్లో విస్తరించి ఉంది. కొల్లేరులో బెడ్, బెల్ట్ గ్రామాలు 120కుపైగా ఉన్నాయి. ఈ గ్రామాల్లోని లక్షలాది మంది ప్రజలు కొల్లేరుపై ఆధారపడి జీవిస్తున్నారు. కొల్లేరులో సంప్రదాయ పద్ధతిలో రైతులు వరి సాగు చేసేవారు. జలగం వెంగళరావు ప్రభుత్వ హయాంలో కొల్లేరు గ్రామాల్లో సొసైటీలు ఏర్పాటు చేసి భూములను పంపిణీ చేశారు. భూములు చేపల చెరువులకు అనుకూలంగా ఉంటాయంటూ ప్రభుత్వమే బలవంతంగా చేపల చెరువులు తవ్వించింది. అయితే, 2005లో ఆపరేషన్ కొల్లేరు పేరుతో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో కొల్లేరులోని చేపల చెరువులన్నింటినీ బాంబులు పెట్టి ధ్వంసం చేశారు. కొల్లేరు భూములనే కాకుండా దాదాపు పది వేల ఎకరాల్లోని పట్టా భూముల్లోని చెరువులను ధ్వంసం చేయడంతో అప్పటి నుంచి కొల్లేరు ప్రజల బతుకులు దుర్భరంగా మారాయి. ఉపాధి లేక కర్ణాటక, కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలకు వలస వెళ్లి బతుకులు నెట్టుకొస్తున్నారు. రాష్ట్ర విభజన తర్వాత 2014లో టిడిపి, బిజెపి కలిసి ఎన్నికల్లో పోటీ చేశాయి. భీమవరంలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని అభ్యర్థిగా ఉన్న మోడీ మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే కొల్లేరును మూడో కాంటూరుకు కుదిస్తామని హామీ ఇచ్చారు. దీంతో, కైకలూరు ఎమ్మెల్యేగా బిజెపి అభ్యర్థి కామినేని శ్రీనివాస్‌ను ప్రజలు గెలిపించారు. సర్వేల పేరుతో హడావుడి చేయడం తప్ప, కొల్లేరు ప్రజలకిచ్చిన మాటను నిలుపుకోలేదు. కొల్లేరును మూడో కాంటూరుకు కుదించాలంటూ అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రంలోని టిడిపి, బిజెపి ప్రభుత్వం అప్పట్లో చేతులు దులుపుకుంది. ధ్వంసం చేసిన పట్టా భూములను రైతులకు అప్పగించలేదు. అధికారులు, రాజకీయ నాయకుల చుట్టూ తిరుగుతున్నా బాధిత ప్రజలకు నేటికీ న్యాయం జరగలేదు.

### ఎకో సెన్సిటివ్ జోన్ పేరుతో వైసిపి వెన్నుపోటు !


2019 ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే కొల్లేరు ప్రజలకు న్యాయం చేస్తామంటూ వైసిపి హామీ ఇచ్చింది. అయితే, అధికారంలోకి వచ్చాక మూడో కాంటూరు కుదింపుపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేలేకపోయింది. కొల్లేరును పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని ఇచ్చిన హామీనీ గాలికొదిలేసింది. మూడో కాంటూరుకు కుదింపును పక్కనపెట్టి ఎకో సెన్సిటివ్ జోన్ పేరుతో కొల్లేరు ప్రజలకు వెన్నుపోటు పొడించేందుకు సిద్ధమైంది. కొల్లేరును పదో కాంటూరు వరకూ విస్తరించేందుకు ఏరియల్ సర్వే నిర్వహించడంతోపాటు మండల కేంద్రాల్లో ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేసింది. దాదాపు మరో 80కుపైగా గ్రామాలను ఎకోసెన్సిటివ్ జోన్‌లోకి చేర్చేందుకు ప్రణాళికలు రూపొందించింది. ప్రజలు వ్యతిరేకిస్తున్నా పట్టించుకోలేదు.

### మళ్లీ ఓట్ల కోసం మోసపూరిత మాటలు

ప్రస్తుత ఎన్నికల్లో టిడిపి, బిజెపి, జనసేన కూటమిగా ఏర్పడి పోటీ చేస్తున్నాయి. పొత్తులో భాగంగా కైకలూరులో బిజెపి పోటీ చేస్తోంది. 2014లో గెలుపొందిన కామినేని శ్రీనివాస్‌కే మరోసారి టికెట్ దక్కింది. అప్పుడు ఐదేళ్లపాటు కొల్లేరు ప్రజలను మోసగించిన బిజెపి అభ్యర్థి%ో% కొల్లేరు సమస్య మాతోనే పరిష్కారమంటూ ఇప్పుడు మళ్లీ కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారు. వైసిపి, టిడిపి కూడా కొల్లేరు ప్రజలను మరోసారి మాటమాటలతో మభ్యపెట్టాలని చూస్తున్నాయి. ఈ పార్టీల తీరును నిశితంగా గమనిస్తున్న కొల్లేరు ప్రజలు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామని అంటున్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక




# ప్రఫుల్ హింగేపై సన్‌రైజర్స్ హైదరాబాద్ వేటు



వరుసగా రెండు మ్యాచ్‌లు గెలిపించిన యువ పేసర్ ప్రఫుల్ హింగేపై సన్‌రైజర్స్ హైదరాబాద్ వేటు వేసింది. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో ఉప్పల్ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో రెండు మార్పులతో బరిలోకి దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. ప్రఫుల్ హింగే, లివింగ్ స్టోన్‌లను తుది జట్టు నుంచి తప్పించి ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్ లిస్ట్‌లో చేర్చింది. పిచ్ స్పిన్ బౌలింగ్‌కు అనుకూలంగా ఉంటుందనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామని సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ఇషాన్ కిషన్ తెలిపాడు. ఎక్కువ స్పిన్ ఆప్షన్స్ కోసం ప్రఫుల్ హింగేను పక్కనపెట్టామని చెప్పాడు. దిల్షాన్ మదుషంక తుది జట్టులోకి వచ్చాడని ఇషాన్ కిషన్ తెలిపాడు. అయితే ప్రఫుల్ హింగే, మదుషంకలో ఒకరే ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఆడుతారని చెప్పాడు. ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది. టాస్ సందర్భంగా మాట్లాడిన ఇషాన్ కిషన్.. గత మ్యాచ్‌లతో పోల్చితే ఇది భిన్నమైన వికెట్ అని తెలిపాడు. 'ఈ పిచ్‌పై ఇప్పుడే ఒక నిర్ణయానికి రాలేం. ఎందుకంటే గత కొన్ని మ్యాచ్‌ల్లో మేం ఆడిన వికెట్ లాగా ఇది లేదు. పిచ్ కండిషన్స్ బట్టి ఆడాల్సి ఉంది. ఈ రోజు మా తుది జట్టులో కొన్ని మార్పులు ఉన్నాయి, మధుషంక బరిలోకి దిగుతుండగా.. ప్రఫుల్ హింగే బెంచ్‌కే పరిమితం కానున్నాడు. ఈ విషయంపై నాకు క్లారిటీ లేదు. హర్ష్‌దూబే తిరిగి జట్టులోకి వచ్చాడు. ఎందుకంటే ఇది కొంచెం స్లో ట్రాక్. వికెట్లు తీయడానికి మాకు స్పిన్ ఆప్షన్ ఉండాలని ఈ నిర్ణయం తీసుకున్నాం. మా కుర్రాళ్లు అద్భుతంగా రాణిస్తున్నారు. ఫలితాలను చూసి ఈ మాట చెప్పడం లేదు. మా ప్రణాళికలను వారు అమలు చేస్తున్న విధానం, వారి మనస్థత్వం చూసి ఈ మాట అంటున్నా. మరోవైపు ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నాడు. టాస్ విషయంలో తమకు అదృష్టం కలిసి వస్తుందన్నాడు. ఢిల్లీ క్యాపిటల్స్ తరపున 100 మ్యాచ్‌లు ఆడుతానని అనుకోలేదని, ఈ రోజు విజయం దక్కుతుందనే ఆశాభావంతో ఉన్నానని వెల్లడించాడు. తమ తుది జట్టులో ఒక మార్పు చేశామని చెప్పిన అక్షర్ పటేల్.. ఆకీబ్ స్థానంలో నితీష్ రాణా బరిలోకి దిగుతున్నాడని తెలిపాడు.

# చిక్కుల్లో యూసఫ్ పఠాన్

మహానగరం ముంబైలోని బైకుల్లా ప్రాంతంలో జరిగిన ఒక చిన్న వివాదం చిలికి చిలికి గాలివానలా మారి, చివరకు పోలీసు కేసులకు దారితీసింది. టీమ్ ఇండియా మాజీ ఆటగాడు యూసుఫ్ పఠాన్ మామ, ఆయన కుమారుడు మరియు మరో బంధువు కలిసి ఒక వ్యక్తిపై, అతని కుటుంబంపై దాడి చేశారనే ఆరోపణలతో ముంబై పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఈ గొడవ రెండు రోజుల క్రితం ప్రారంభమైంది. ముంబైలో కురిసిన వర్షాలకు రోడ్లపై గుంతల్లో నీరు చేరింది. ఆ దారిలో వెళ్తున్న ఒక కారు, గుంతలోని నీటిని రోడ్డు పక్కన ఉన్న వ్యక్తిపై చిమ్మింది. ఈ చిన్న కారణంతో ఆగ్రహానికి గురైన నిందితులు, కారులో ఉన్న వ్యక్తితో వాగ్వాదానికి దిగారు. అది కాస్తా ముదిరి పరస్పర దాడుల వరకు వెళ్లింది. ఈ ఘటనపై బాధితులు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన బైకుల్లా పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో భాగంగా పోలీసులు పలు కీలక ఆధారాలను సేకరించారు.ఘటనా స్థలంలో ఉన్న సీసీటీవీ కెమెరాల ద్వారా నిందితులను స్పష్టంగా గుర్తించారు.దాడికి ఉపయోగించిన వెదురు కర్రలు, బేస్ బాల్ బ్యాట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.నిందితులపై భారతీయ న్యాయ సంహిత (గతంలో ఖాజ) లోని సెక్షన్ 118(2), 115(2), 324, 352, 351(2), మరియు 3(5) కింద కేసులు నమోదు చేశారు.ప్రస్తుతం ముగ్గురిని అరెస్ట్ చేయగా, ఈ కేసులో మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు సమాచారం. నిందితులను కోర్టులో హాజరుపరిచినప్పుడు, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు మరియు సీసీటీవీ ఫుటేజ్ తమ వద్ద బలంగా ఉన్నాయని పోలీసులు కోర్టుకు వివరించారు. ప్రస్తుతం ఎన్నికల ప్రచార పర్వం కొనసాగుతున్న తరుణంలో,ఒక సిట్టింగ్ ఎంపీ అయిన యూసుఫ్ పఠాన్ బంధువులు ఇలాంటి గొడవల్లో అరెస్ట్ కావడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రత్యర్థి పార్టీలు ఈ అంశాన్ని ప్రచారంలో ప్రస్తావించే అవకాశం కనిపిస్తోంది.నగరాల్లో పెరుగుతున్న ట్రాఫిక్, ఒత్తిడి వల్ల చిన్న చిన్న కారణాలకే ప్రజలు విచక్షణ కోల్పోయి దాడులకు దిగడం ఆందోళన కలిగిస్తోంది. రోడ్డుపై వెళ్లేటప్పుడు సహనం పాటించకపోతే, అది ఎంతటి వారినైనా చట్టం ముందు నిలబెడుతుందని ఈ ఘటన మరోసారి నిరూపించింది. పోలీసులు పరారీలో ఉన్న మరో వ్యక్తి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.


# చాహల్ వద్దు.. కోహ్లీ లాంటోడు కావాలి

## బిగ్‌బాస్ 13 ఫేమ్, ప్రముఖ స్పోర్ట్స్ యాంకర్ షెఫాలీ బగ్గా



టీమిండియా వెటరన్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్‌తో తాను డేటింగ్ చేస్తున్నట్లు వచ్చిన వార్తలను బిగ్‌బాస్ 13 ఫేమ్, ప్రముఖ స్పోర్ట్స్ యాంకర్ షెఫాలీ బగ్గా కొట్టిపారేసింది. ఇలాంటి వార్తలతో తాను విసిగిపోయానని అసహనం వ్యక్తం చేసింది. కలిసి డిన్నర్ చేసినంత మాత్రాన డేటింగ్ అంటూ ప్రచారాం చేస్తారా? అని మండిపడింది.యుజ్వేంద్ర చాహల్‌తో కలిసి షెఫాలీ బగ్గా ఉన్న వీడియో ఒకటి వైరల్ కావడంతో ఈ ఇద్దరూ డేటింగ్‌లో ఉన్నారనే పుకార్లు వెలువడ్డాయి. తాజాగా ఈ వార్తలపై స్పందించిన షెఫాలీ బగ్గా.. తనకు చాహల్ వద్దని, కోహ్లీలాంటి అబ్బాయి కావాలని పేర్కొంది. ఇలాంటి చిన్న చూపుతో తాను విసిగిపోయానని పేర్కొంది. వాస్తవం ఏంటో తనకు, తన ఆత్మీయులకు తెలుసు అని పేర్కొంది. తనకు క్రికెటర్లతో డేటింగ్ చేసే ఉద్దేశం లేదని స్పష్టం చేసింది. 'ఇది నా వృత్తి. నా ప్రొఫెషన్, వ్యక్తిగత జీవితాన్ని కలిపే ఉద్దేశం అస్సలు లేదు. అందుకే క్రికెటర్లతో డేటింగ్ చేసే ఆలోచన నాకు లేదు. నాకు విరాట్ కోహ్లీ లాంటి భాగస్వామి కావాలి.

అక్షరకలం
తెలుగు దినపత్రిక








# చిరుతో బాబీ సినిమా

## నెగెటివ్ రోల్‌లో డింపుల్ హయతి


టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద 'వాల్తేరు వీరయ్య'తో మ్యాజిక్ చేసిన మెగాస్టార్ చిరంజీవి, మాస్ డైరెక్టర్ బాబీ కొల్లి మళ్ళీ చేతులు కలిపారు. చిరంజీవి కెరీర్‌లో 158వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులను ముగించుకుని షూటింగ్‌కు సిద్ధమవుతోంది. ఇప్పటికే మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్, బాలీవుడ్ నటుడు అనురాగ్ కశ్యప్ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయి. ఇక ఈ సినిమాలో చిరు సరసన ప్రియమణి హీరోయిన్‌గా నటించే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. కాగా, ఈ చిత్రానికి సంబంధించి తాజాగా వినిపిస్తున్న ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఈ సినిమాలో ఒక కీలక పాత్ర కోసం బోల్డ్ బ్యూటీ డింపుల్ హయాతిని ఎంపిక చేసినట్లు సమాచారం. సాధారణంగా డింపుల్ హయాతి అంటే గ్లామర్ పాత్రలకు కేరాఫ్ అడ్రస్. కానీ బాబీ ఈ సినిమాలో ఆమెను సరికొత్తగా చూపించబోతున్నారట. ఇందులో ఆమె హీరోయిన్ కాదు అని, నెగిటివ్ షేడ్స్ ఉన్న ఒక పవర్‌ఫుల్ పాత్రలో కనిపిస్తుందని తెలుస్తోంది. మెగాస్టార్ వంటి దిగ్గజ నటుడికి ఎదురు నిలిచే పాత్ర కావడంతో డింపుల్ రోల్ చాలా ఇంటెన్సివ్‌గా ఉండబోతోందట. ఈ డిఫరెంట్ కాస్టింగ్ సినిమాకు పెద్ద ప్లస్ అవుతుందని ఫిలిం నగర్ వర్గాలు భావిస్తున్నాయి. కమెగాస్టార్ ఒక సరికొత్త లుక్‌లో కనిపించబోతున్నారని, బాబీ ఈ పాత్రను చాలా స్టైలిష్‌గా డిజైన్ చేశారని టాక్.






# మరోమారు వాయిదా దిశగా పెద్ది

జూన్ 4 నుంచి 24కు మారినట్లు వార్తలు మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమాపై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో రూపొందుతున్న ఈ చిత్రం మల్టీ స్పోర్ట్స్ నేపథ్యంతో ప్రత్యేకంగా రూపొందుతోంది. ఇప్పటికే చిత్రీకరణ దాదాపు పూర్తయిందని, ఒక పాట మినహా మిగతా భాగం ముగిసినట్లు చిత్రబృందం తెలిపింది. ప్రస్తుతం ఆ చివరి పాట చిత్రీకరణ కొనసాగుతుండగా, విడుదల తేదీపై కూడా స్పష్టత వస్తోంది. ముందుగా జూన్‌లో సినిమా విడుదల అవుతుందని ప్రకటించిన మేకర్స్, ఖచ్చితమైన తేదీని మాత్రం వెల్లడించలేదు.




# కొత్త గృహంలోకి ప్రవేశించనున్న బన్నీ

## జూబ్లీహిల్స్‌లో ఖరీదైన ఇంటి నిర్మాణం

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పాన్ ఇండియా స్థాయిలో తన క్రేజ్‌ను రోజు రోజుకు పెంచుకుంటూ, సంపాదనలోనూ కొత్త రికార్డులు సృష్టిస్తున్నారు. 'పుష్ప' సినిమాతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న ఆయన, సినిమాల ద్వారా మాత్రమే కాకుండా బ్రాండ్ ఎండార్స్‌మెంట్లు, భారీ రెమ్యునరేషన్లతో టాలీవుడ్‌లో అత్యధిక ఆదాయం పొందుతున్న నటులలో ఒకరిగా నిలిచారు. ఈ విజయాలకి తగ్గట్టుగానే ఆయన జీవనశైలిని కూడా విలాసవంతంగా తీర్చిదిద్దుకుంటున్నారు. ఇప్పటికే సినీ రంగంలోనే కాకుండా వ్యాపార రంగంలో కూడా అడుగుపెట్టిన బన్నీ, 'అల్లు స్టూడియోస్' నిర్మాణంతో తన విజన్‌ను చూపించారు. ఇప్పుడు అదే స్థాయిలో తన వ్యక్తిగత జీవితంలో కూడా ఓ భారీ ప్రాజెక్ట్‌ను పూర్తి చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. హైదరాబాద్‌లోని అత్యంత ఖరీదైన ప్రాంతమైన జూబ్లీహిల్స్‌లో ఆయన నిర్మిస్తున్న కొత్త మేన్షన్ ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ లగ్జరీ హౌస్ సుమారు 4 వేల చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మితమవుతోంది. అత్యాధునిక సదుపాయాలు, ప్రీమియం ఇంటీరియర్స్, ప్రత్యేక డిజైన్‌లతో ఈ ఇంటిని అత్యంత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. ముఖ్యంగా ఈ మేన్షన్ నిర్మాణానికి దాదాపు రూ.80 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నట్లు సమాచారం. ఇది పూర్తయితే జూబ్లీహిల్స్‌లోనే అత్యంత ఖరీదైన మరియు స్టైలిష్ ఇళ్లలో ఒకటిగా నిలవనుంది. ఈ మేన్షన్ మరో ప్రత్యేకత ఏమిటంటే, ఇది మెగాస్టార్ చిరంజీవి నివాసానికి సమీపంలోనే ఉండటం.సినీ కుటుంబం మధ్య ఉన్న అనుబంధాన్ని ప్రతిబింబించేలా ఈ ఇంటి లొకేషన్ కూడా ప్రత్యేక ఆకర్షణగా మారింది. ప్రస్తుతం ఈ నిర్మాణం తుదిదశకు చేరుకోగా, ఈ ఏడాది చివర్లో అల్లు అర్జున్ తన కుటుంబంతో కలిసి గృహప్రవేశం చేయనున్నట్లు తెలుస్తోంది. అల్లు అర్జున్ నిర్మిస్తున్న ఈ కొత్త మేన్షన్ కేవలం ఒక ఇల్లు మాత్రమే కాదు.. ఆయన సాధించిన విజయాలకు ప్రతీకగా నిలిచే ఒక ల్యాండ్‌మార్క్‌గా మారబోతోందని అభిమానులు భావిస్తున్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# వాడవాడలా ఎర్రజెండా ఎగురవేయాలి

మే డే సందర్భంగా

సీపీఎం పిలుపు

కార్మికులను బానిసలుగా మార్చే కుట్రలను తిప్పికొట్టాలి

సీపీఎం నేత సయ్యద్ హాశం

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం



ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా వాడవాడలో అరుణ పతాకాలు ఎగురవేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద హాశం పిలుపునిచ్చారు. శనివారం సిపిఎం నల్గొండ పట్టణ కమిటీ సమావేశం సుందరయ్య భవన్ లో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన హాశం మాట్లాడుతూ చికాగో నగరంలో హే మార్కెట్లో 8 గంటల పని విధానం కోసం జరిగిన పోరాటంలో అమరుల రక్తతరపడంతో ఏర్పడిన ఎర్రజెండా నాటి నుండి నేటి వరకు అనేక ఆ స్ఫూర్తితో పోరాటాలు చేసి విజయాలు సాధించడం జరిగిందని అన్నారు. నాటి పోరాటాల ఫలితాలను నేడు బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా మారుస్తూ కార్మికులను బానిసలుగా చేయడానికి కుట్రలు చేస్తుందని ఆరోపించారు. మే డే స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలపై కార్మికులు కర్షకులు వ్యవసాయ కార్మికులు మే డే సందర్భంగా జరిగే ర్యాలీలలో సభలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. పెన్షన్లు పెంచాలని వందల మంది దరఖాస్తులు పెట్టి భర్తలు చనిపోయి వికలాంగులు మారిన వారు అనేకమంది కొత్త పెన్షన్లకు ఎదురుచూస్తున్నారని వారికి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టణంలో నిర్మించిన 552 డబల్ బెడ్ రూమ్ లో లాటరీ ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులకు వెంటనే ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇచ్చి స్వాధీన పరచాలని డిమాండ్ చేశారు. ప్రకాశం బజార్ ఎగ్బాల్ మిలాన్ కా నుండి మైసయ్య విగ్రహం వరకు ఫుట్పాతుల మీద జీవనోపాధి పొందుతున్న వారిని తొలగించిన నగరపాలక సంస్థ వారికి శాశ్వతం ప్రాతిపదికన దుకాణ సముదాయాలు నిర్మించి ఉపాధిని కాపాడాల్సిన అవసరం ఉందని అన్నారు ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, అవుట రవీందర్, దండెంపల్లి సరోజ , అద్దంకి నరసింహ, సలివొజి సైదాచారి, కన్నెకంటి సత్య నారాయణ, సర్దార్ అలీ, శాఖ కార్యదర్శులు సీతా వెంకటయ్య, గంజి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో తోటి మిత్రున్ని హత్యచేసిన స్నేహితులు

మద్యం లక్కీ డ్రాప్ కోసం ఒకరి లైఫ్ క్లోజ్

నిందితుని కన్న తల్లే పోలీసులకు సమాచారం ఇచ్చి కొడుకును పట్టించింది

యాదాద్రి భువనగిరి అక్షర కలం



ఎడతెరిపి లేకుండా మద్యం తాగుతూ, చివరి బాటిల్ లోని లక్కీ డ్రాప్ కోసం గొడవ పడి ఇద్దరు యువకులు తోటి స్నేహితున్ని అత్యంత దారుణంగా హత్య చేసిన సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మల రామారం మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన రాగీరు మధు, ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్న ఉట్ల నవీన్, అంబులెన్స్ డ్రైవర్ గా పనిచేస్తున్న గాంధారి చరణ్ మిత్రులు. వీరు ముగ్గురు కలిసి ఈనెల 21 సాయంత్రం మేడిపల్లి శివారులోని ప్రభుత్వ పాఠశాల వెనుక భాగంలో రాత్రి మొత్తం అక్కడే మద్యం తాగుతూ గడిపారు. వీరు సుమారు నాలుగు ఫుల్ బాటిల్స్ మద్యం తాగినట్లు తెలుస్తోంది. చివరి బాటిల్ లోని లక్కీ డ్రాప్ నాకు పోయకుండా మీరే తాగారని మధు, నవీన్, చరణ్ లతో గొడవపడి వారి పై చేయి చేసుకున్నాడు. మద్యం మత్తులో ఉన్న స్నేహితులు మధును పక్కన ఉన్న ఇనుప రాడ్ తో కొట్టడంతో మధు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. శవాన్ని శామీర్ పేట శివారులోని ఓ వెంచర్ లో చెట్ల పొదల మధ్య పడేసి నవీన్ , చరణ్ లు వాళ్ళ ఇళ్ళకు వెళ్ళి పోయారు. రెండు రోజులైనా మధు ఇంటికి రాకపోవడంతో మధు కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతూ వెతుకుతున్నారు. నవీన్, చరణ్ లు ఏమి జరగనట్లు ఉంటూ ఎవరికి అనుమానం రాకుండా ప్రయత్నించారు. కానీ చివరకు అంబులెన్స్ డ్రైవర్ గా పనిచేస్తున్న చరణ్, తన కన్న తల్లికి జరిగిన విషయాన్ని చెప్పడంతో ఆ కన్న తల్లి తన కొడుకు చేసిన తప్పును దాచిపెట్టి కుండా పోలీసులకు సమాచారం ఇచ్చి కొడుకును పోలీసులకు పట్టించింది. భువనగిరి రూరల్ సీఐ చంద్రబాబు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. గతంలో వీరు ముగ్గురు గంజాయి కేసులో నిందితులుగా ఉన్నారని, వీరు మద్యానికి, మత్తుకు బానిసలై ఉన్నారని పోలీసులు చెబుతున్నారు.

# విద్యార్థులు “బహుముఖ” ప్రజ్ఞాశాలలుగా ఎదగాలి.. సెక్రెటరీ బి. సైదులు

మహాత్మా జ్యోతిబాపూలే గురుకులాల్లో సమ్మర్ కోచింగ్ క్యాంప్ ప్రారంభం



ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న మల్టిపుల్ ఈవెంట్స్ లో పాల్గొని విద్యార్థులు రాణించాలని రాష్ట్ర మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యా సంస్థల సెక్రటరీ బి. సైదులు అన్నారు. శనివారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలో ఉన్న కనగల్ మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల విద్యాలయలో ఉమ్మడి నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాల బీసీ గురుకుల పాఠశాలలు, హాస్టల్ల విద్యార్థులకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన సమ్మర్ కోచింగ్ క్యాంప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, ఇందులో భాగంగా విద్యతో పాటు, వివిధ రకాల వృత్తి నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు విద్యార్థులకు సమ్మర్



కోచింగ్ ద్వారా వివిధ రకాల కార్యక్రమాలలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు కేవలం ఒకటి, రెండు అంశాల పై మాత్రమే విద్యార్థులు పాల్గొనే వారని, కానీ ప్రభుత్వ ఆదేశాల మేరకు మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో అన్ని రకాల ఈవెంట్స్ లో సమ్మర్ కోచింగ్ శిక్షణ ఇస్తున్నట్టు ఆయన వెల్లడించారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు, ఏదైనా ఒక నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలని, అది భవిష్యత్తులో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఆ నైపుణ్యం ద్వారా ఉద్యోగాలు సైతం పొందవచ్చని అన్నారు .అందువల్ల విద్యార్థులు విద్యను అభ్యసిస్తూనే ఏదైనా అంశంలో స్వీయ శిక్షణ పొందాలని పిలుపునిచ్చారు.కాగా ఈనెల 24 నుండి మే 8 వరకు నిర్వహిస్తున్న ఈ సమ్మర్ కోచింగ్ క్యాంప్ లో భాగంగా క్రాఫ్ట్స్, గేమ్స్, స్పోర్ట్స్, కంప్యూటర్ ట్రైనింగ్, స్పోకెన్ ఇంగ్లీష్ లో శిక్షణ ఇవ్వడం జరుగుతున్నది. బీసీ గురుకుల పాఠశాలల ఆర్ సి ఓ స్వప్న, డిసిఓ సంధ్యారెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ విజయ్ కుమార్, అసిస్టెంట్ ప్రిన్సిపల్ స్వామి, డిప్యూటీ వార్డెన్ శ్రీ లక్కీ స్టాలిన్, వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు ఆయుష్మాన్ భారత్ కార్డుల పంపిణీ

పారిశుధ్య కార్మికుల భద్రతే ప్రభుత్వ లక్ష్యం:

మున్సిపల్ చైర్‌పర్సన్ డా. కోడి శ్రీనివాసులు



అక్షరకలం, చండూరు

చండూరు మున్సిపాలిటీ పరిధిలోని పారిశుధ్య కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వ 'నమస్తే' పథకంలో భాగంగా శనివారం స్థానిక పి.ఆర్ గెస్ట్ హౌస్‌లో ఆయుష్మాన్ భారత్ బీమా కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ డా. కోడి శ్రీనివాసులు మరియు కమీషనర్ ఎల్. మల్లేశం చండూరు పరిధిలోని ఏడుగురు వేస్ట్ పికర్స్ మరియు సెప్టిక్ ట్యాంక్ క్లీనర్లకు తలా ఐదు లక్షల రూపాయల విలువైన ఉచిత వైద్య బీమా కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మురుగు కాలువలు మరియు సెప్టిక్ ట్యాంకుల శుభ్రతలో యంత్రాలను వినియోగించడం ద్వారా మానవ ప్రమేయాన్ని తగ్గించి, కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించడంతో పాటు సున్నా మరణాల లక్ష్యాన్ని సాధించడమే ఈ పథక ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రభుత్వం సూచించిన ఆసుపత్రుల్లో కార్మికులు ఈ కార్డు ద్వారా మెరుగైన వైద్యం పొందవచ్చని, కార్మికుల భద్రత, గౌరవం మరియు సుస్థిర జీవనోపాధిని పెంపొందించడమే తమ ప్రధాన ధ్యేయమని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ భూతరాజు దశరథ, కౌన్సిల్ సభ్యులు తేలుకుంట్ల రాజకుమారి, బుషిపాక వాసు, సామ సుజాత యాదవరెడ్డి, జెల్ల ధనమ్మ శ్రీనివాసు, కొన్రెడ్డి మధు, కోడి సుష్మ వెంకన్న, కటకం రమేష్, కో-ఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ, షేక్ ఖలీల్, మొగుదాల సత్తమ్మ, వార్డు అధికారులు శ్రీరాములు, సాయిరాం, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ అరవింద్ రెడ్డి మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాలల సమస్యలను సమిష్టిగా, సమన్వయంతో పరిష్కరించాలి

మొదటి అదనపు న్యాయమూర్తి పి. ముక్తిదా

యాదాద్రి భువనగిరి అక్షర కలం

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, యాదాద్రి భువనగిరి అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు వారి సూచనల మేరకు మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి పి. ముక్తిదా కోర్టు ఆవరణలో బాల్య వివాహాలు, వరకట్న నిషేధం, పోక్సో చట్టం మరియు బాధితులకు అందచేస్తున్న నష్ట పరిహారం, సంబంధిత శాఖల సమన్వయం, న్యాయ సహాయం మొదలగు అంశాలపై అవగాహన, సమీక్ష సదస్సును శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ వరకట్న దురాచారాన్ని రూపు మాపడానికి గౌరవ సుప్రీం కోర్టు వారు తగిన సూచనలు చేశారని ఈ సూచనల ప్రకారం వరకట్న నిషేధంపై అన్ని వర్గాల వారికి న్యాయ విజ్ఞాన సదస్సులు, కార్యాచరణ ప్రణాళిక



కార్యక్రమాలు, ఫీల్డు స్థాయిలో ఉన్నవారికి తగిన శిక్షణలు ఇవ్వాలని అన్నారు. జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ బాల్య వివాహ నిషేధానికై అవగాహన, మద్దతు, సహాయం, చర్యలు అంశాలతో జాతీయ పథకాన్ని రూపొందించారని,ఈ పథకాన్ని జిల్లా వ్యాప్తంగా అమలు చేయటానికి చైల్డ్ లైన్, విద్యాశాఖ, వైద్య ఆరోగ్య శాఖ, సంక్షేమ శాఖ, పోలీసు శాఖలు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థకు సహకరిస్తూ బాల్య వివాహ నిషేధాన్ని కఠినంగా అమలు చేయాలన్నారు. పొక్సో కేసుల పరిష్కారానికి, బాధితుల రక్షణ, పునరావాసం, నష్ట పరిహారం మొదలైనవి అందజేయుటకు పోలీసు, సంక్షేమ శాఖలు, చైల్డ్ లైన్ సమన్వయంతో చట్టం అమలుకు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి, ఇంచార్జి కార్యదర్శి యం. ఉషశ్రీ, జువెనైల్ జస్టిస్ బోర్డు న్యాయమూర్తి జి. స్వాతి లు మహిళలపై మరియు పిల్లలపై జరుగు హింసను ధైర్యంగా ఎదుర్కొనటానికి వారికి ఇవ్వాల్సిన చైతన్యం, అవగాహన, తీసుకోవాల్సిన చర్యలు, సంబంధిత చట్టాలు తెలియజేశారు. కార్యక్రమంలో సి. డబ్ల్యూ. సి చైర్మన్ జయశ్రీ, సభ్యులు ఎర్ర శివరాజ్, రుద్రమదేవి, డిఎస్పీ లు రవీందర్, శ్రీనివాస్ నాయుడు, పి. మధుసూదన్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి నరసింహ రావు, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కేశవ రెడ్డి, జిల్లా బాలల సంక్షేమ అధికారిని అనంత లక్ష్మి, సఖి కేంద్రం సెంట్రల్ అడ్మిన్ వినీల, సార్ప్ సంస్థ డాక్టర్ ప్రమీల, న్యాయ సహాయ న్యాయవాదులు, భువనగిరి సీడిపిఓ శైలజ, ప్యానల్ లాయర్లు, మహిళా సాధికారత శాఖ జిల్లా సమన్వయకర్త హర్ష, పారా లీగల్ వాలంటీర్లు సదస్సులో పాల్గొన్నారు.

# లీగల్ మెట్రాలజీ శాఖ ఆకస్మిక తనిఖీలు

అక్షరకలం నల్గొండ

నల్లగొండ జిల్లా లీగల్ మెట్రాలజీ జిల్లా అధికారి వి. శ్రీనివాసులు ఆదేశాల మేరకు, శనివారం నల్గొండ జిల్లా చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని పలు వ్యాపార కేంద్రాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అసిస్టెంట్ కంట్రోలర్ కే. సిద్ధార్థ కుమార్ పర్యవేక్షణలో ఈ తనిఖీలు జరిగాయి. ఈ దాడుల్లో భాగంగా ప్రధానంగా రేషన్ దుకాణాలు గ్యాస్ సిలిండర్ డెలివరీ వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రేషన్ షాపుల్లో ఎలక్ట్రానిక్ తూకపు యంత్రాల కచ్చితత్వాన్ని పరిశీలించడమే కాకుండా, యంత్రాలలో ఏవైనా అనధికారిక చిప్‌లు లేదా ఎలక్ట్రానిక్ పరికరాలు అమర్చారా అనే కోణంలో తనిఖీలు చేశారు. గ్యాస్ సిలిండర్ల వినియోగదారులకు సరఫరా చేస్తున్న 14.2 కేజీల, 5 కేజీల గృహ వినియోగ సిలిండర్ల నికర బరువును క్రాస్ చెక్ చేశారు. ఈ తనిఖీల సమయంలో ఎక్కడా ఎటువంటి అక్రమాలు లేదా నిబంధనల ఉల్లంఘనలు జరగలేదని అధికారులు స్పష్టం చేశారు. వ్యాపారస్తులు తప్పనిసరిగా లీగల్ మెట్రాలజీ శాఖ ద్వారా ముద్ర వేయబడిన తూకపు యంత్రాలను మాత్రమే వాడాలి. తూకంలో తక్కువ చేసినా లేదా నిబంధనలు అతిక్రమించినా లీగల్ మెట్రాలజీ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినియోగదారులు ఎవరైనా తూకం లేదా కొలతల్లో మోసపోయినట్లు గుర్తిస్తే, వెంటనే లీగల్ మెట్రాలజీ శాఖ అధికారులను సంప్రదించి ఫిర్యాదు చేయాలని అధికారులు కోరారు. ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని వారు తెలిపారు.

# ప్రభుత్వ భూమి కబ్జా, ఆక్రమణ లపై సమగ్ర విచారణ జరిపించాలి

28 వ వార్డు కౌన్సిలర్ సూదగాని సరిత రాజు గౌడ్

యాదాద్రి భువనగిరి అక్షర కలం



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి పట్టణంలో గల ప్రభుత్వ భూములను కొందరు ఆక్రమణలు చేస్తూ, కబ్జాలకు పాల్పడుతున్నరని భువనగిరి మున్సిపల్ 28 వ వార్డు కౌన్సిలర్ సూదగాని సరిత రాజు గౌడ్ ఆరోపించారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. భువనగిరి పట్టణంలోని 28 వార్డులో భారత్ టాకీస్ ఎదురుగా సర్వే నెంబర్ 963 లోని, లక్షల విలువైన ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేసి, ఆక్రమణ లకు పాల్పడిన విషయం పై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ ఆమె భువనగిరి తహసీల్దార్ జగన్ మోహన్ ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త సూదగాని రాజు గౌడ్ ఉన్నారు.

# ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలి ;

– ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చెయ్యాలి.

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,25)

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, ఏఐపీకే ఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జి . వెంకట్ రాములు, చెన్నప్ప జిల్లా సహాయ కార్యదర్శి హాజీ మలంగ్, ఉపాధి హామీ కూలీ సమస్యలు పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నారాయణపేట మండల ఎమ్మార్వో అమరేందర్ కృష్ణ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కూలీల సమస్యలు పరిస్కారం చెయ్యాలని, భూమిలేని కూలీలకు రైతు భరోసా ఇవ్వాలని, 2006 నా ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అమలు చేస్తూ వచ్చింది. బిజెపి అధికారంలో వచ్చిన తర్వాత ఈ పథకానికి బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ, కూలీలకు 100 రోజుల పని దినాలను తగ్గిస్తూ, వేతనం రోజువారీగా 35 నుంచి 100 , 200 రూపాయల్లో మాత్రమే చెల్లిస్తూ వస్తున్నారు. దినసరి కూలి సరిపడక అలాగే గిట్టుబాటు పథకంలో ఎన్నో సాంకేతిక లోటు పాట్లు జరుగుతూ వచ్చాయి. పని దినాలు తగ్గిపోతూ వేతనాన్ని తగ్గిస్తూ వచ్చారు. వీటి వలన ఈ పథకానికి కూలీలను దూరం చేయడమే, ఉపాధి హామీ పథకం పేరు మారుస్తూ కొత్తగా రామ్‌బిజీ బిరామ్ పేరు తో పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకాన్ని పాత పేరుతో కొనసాగించాలి. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చెయ్యాలి. నాట్లు, కోతలు, కలుపులు వివిధ వ్యవసాయ అవసరాలకు ఉపాధి హామీ పథకాలను అమలు చెయ్యాలని డిమాండ్ చేస్తున్నాము.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ–సూర్యాపేట–యాదాద్రి

# జనగణనలో "స్వీయ గణన"దే కీలక పాత్ర

**స్వీయ గణన ను సద్వినియోగం చేసుకోండి**

**జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ పిలుపు**

**నేటి 26 నుండి మే 10 వరకు ఆన్‌లైన్ పోర్టల్‌లో వివరాల నమోదుకు అవకాశం**

**నల్గొండ జిల్లా లో 5.03 లక్షల గృహాలు**

**3179 మంది గణకులు, 531 మంది సూపర్వైజర్లు**

**మీడియా సమావేశంలో వివరాలు వెల్లరించిన కలెక్టర్**

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

జనగణన 2027 ప్రక్రియలో భాగంగా, ప్రజల సౌకర్యార్థం ప్రవేశపెట్టిన "స్వీయ గణన" విధానాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీ బి. చంద్రశేఖర్ ఒక కోరారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, రాష్ట్రంలో స్వీయ గణన ప్రక్రియ 26 ఏప్రిల్ 2026 నుండి 10 మే 2026 వరకు నిర్వహించడం జరుగుతుందని, జనగణనను ప్రభుత్వం రెండు దశల్లో నిర్వహిస్తున్నదని మొదటి విడత ? మే 11 నుండి జూన్ 9 వరకు హౌస్ లిస్టింగ్ హౌస్ సెన్సెస్ ఉంటుందని, 9 ఫిబ్రవరి 2027 నుండి 28 ఫిబ్రవరి 2027 వరకు జనగణన ఉంటుందని తెలిపారు. జనగణన ప్రక్రియలో భాగంగా ముఖ్యమైన స్వీయ గణనలో అందరూ భాగస్వాములు కావాలని,?ప్రజలు తమ వివరాలను సర్కిల్లను ఏర్పాటు చేయడం జరిగిందని, 3179 గణకులను 531 మంది సూపర్వైజర్లను, 41 మంది చార్జి అధికారులను నియమించినట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారి నిర్వహిస్తున్న ఈ జనగణన పూర్తిగా డిజిటల్ స్థాయిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ విడత నిర్వహించే జనగణమనలో కులం వివరాలను కూడా నమోదు చేయడం జరుగుతుందని, జనగణనకు సంబంధించి నాలుగు విడతల శిక్షణ నిర్వహించాల్సి ఉండగా, ఇదివరకే రెండు విడతలు పూర్తి చేశామని, ఏప్రిల్




స్వయంగా అధికారిక వెబ్ పోర్టల్ ఒవ.ఎవఅంబం.ప్రశీజ.ఱఅ ద్వారా నమోదు చేసుకోవాలని కోరారు.?కుటుంబ సభ్యుల్లో ఎవరైనా ఒకరు 15 నుండి 20 నిమిషాల్లో ఈ ప్రక్రియను పూర్తి చేయవచ్చని,?నమోదు పూర్తయ్యాక మొబైల్ లేదా ఇమెయిల్‌కు ఒక ఎస్ఈ ఐడి వస్తుందని,? తర్వాత దశలో ఎన్యూమరేటర్ ఇంటికి వచ్చినప్పుడు ఈ ఆ ఐడి చూపిస్తే నమోదు ధృవీకరణ పూర్తవుతుందని తెలిపారు. నల్గొండ జిల్లాలో 5 లక్షల 3 వేల గృహాలు ఉన్నాయని, 3729 హౌసింగ్ బ్లాక్ లను, 479 27 నుండి మూడో విడత శిక్షణ ఇవ్వనున్నామని వెల్లడించారు. స్వీయగణనపై విస్తృత ప్రచారం కల్పించాలని, ప్రజలందరూ భాగస్వాములు అయ్యేలా చూడాలని, దీనివల్ల రాష్ట్ర, జాతీయ స్థాయిలో రూపొందించే పథకాలకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, సిపిఓ శ్రీనివాస్ నాయక్, డిపిఆర్ఓ యు. వెంకటేశ్వర్లు, హాజరయ్యారు.

# రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆందోల్ నియోజకవర్గ పర్యటన

**అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు.**

**పేదలు సొంతింటిలో ఆత్మగౌరవం తో బతకాలి.**

**అర్హులైన పేదలకు దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు**



మంత్రి దామోదర్ రాజనర్సింహ.

హైదరాబాద్ : ఏప్రిల్ 25,( అక్షర కలం న్యూస్ ):

వైద్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ ఆందోల్ నియోజకవర్గం పర్యటన లో బాగంగా రేగోడు మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడు అందోల్ మహేష్ కుటుంబ సభ్యులతో కలసి గృహ ప్రవేశం చేశారు. వారి కుటుంబ సభ్యులతో కలిసి సంతోషాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... పేదలు సొంతింటిలో ఆత్మగౌరవంతో బతకాలన్నదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తూ వారికి సొంత ఇంటి కల ను నెరవేరుస్తున్నామన్నారు. ఇల్లు లేని పేదలందరికీ దశలవారీగా ఇళ్లను మంజూరు చేస్తున్నట్లుగా మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు మున్నూరు కిషన్, డాక్టర్స్ సెల్ చైర్మన్ డా. రాజీవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దిగంబర్ రావు, భాస్కర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, సంగమేశ్వర్, సర్పంచ్ పర్వీన్ చోటు మియా, పిర్యా నాయక్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# పోలీసుల పేరుతో నిలువుదోపిడీ

**మధ్యవర్తులపై చీటింగ్ కేసు నమోదు**




అక్షరకలం దేవరకొండ

పోలీసుల పేరు చెప్పి అమాయక ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తున్న ఇద్దరు మధ్యవర్తులపై దేవరకొండ పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను దేవరకొండ ఇన్‌స్పెక్టర్ పి. వెంకట్ రెడ్డి వెల్లడించారు.

తాటికోల్ గ్రామానికి చెందిన జూలూరు నాగేష్ అనే వ్యక్తికి, అతని భార్య రాధికకు మధ్య గత కొంతకాలంగా కుటుంబ తగాదాలు నడుస్తున్నాయి. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన జూలూరు రేణు గౌడ్, వెంకటయ్య అనే వ్యక్తులు నాగేష్‌ను కలిశారు. నాగేష్‌పై దేవరకొండ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైందని, ఆ కేసును మాఫీ చేయించడానికి దేవరకొండ సీఐ లక్ష రూపాయలు అడుగుతున్నారని నమ్మబలికారు. వారి మాటలు నమ్మిన నాగేష్, భయంతో వారికి ఒక లక్ష రూపాయలు ఇచ్చుకున్నాడు. తర్వాత విచారించగా, దేవరకొండ పోలీసు స్టేషన్‌లో నాగేష్‌పై ఎలాంటి కేసు నమోదు కాలేదని తేలింది. పైగా, నాగేష్ తన అత్తమామలు తన ఇంటిపై దాడి చేసినందుకు ఇచ్చిన ఫిర్యాదుపై (జతీ.చీశీ: 125/2026) పోలీసు దర్యాప్తు జరుగుతోంది. ఈ కేసులో నాగేష్ బాధితుడు మాత్రమే. అయితే, నాగేష్ భార్య రాధిక నాగర్ కర్నూల్ జిల్లాలోని వెల్దండ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఆ కేసు విషయంలో తాము సహాయం చేస్తామని చెప్పి రేణు గౌడ్, వెంకటయ్యలు నాగేష్‌ను మోసం చేసి లక్ష రూపాయలు వసూలు చేసినట్లు స్పష్టమైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు దేవరకొండ పోలీసులు నిందితులపై క్రైమ్ నంబర్ 155/2026 ఖ/ం 318(4) తీ/ష 3(5) దీచీూూష్‌-2023 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

**మధ్యవర్తులను నమ్మకండి..**

ఈ సందర్భంగా దేవరకొండ ఇన్‌స్పెక్టర్ పి. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలు ఎవరూ మధ్యవర్తులను ఆశ్రయించి మోసపోవద్దని కోరారు. పోలీసుల పేరు చెప్పి ఎవరైనా డబ్బులు అడిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఏదైనా ఫిర్యాదు ఉంటే నేరుగా పోలీసు స్టేషన్‌కు వచ్చి ఉచితంగా సేవలు పొందాలని, ఇలాంటి దళారీలపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# మూడు ఉద్యోగాల్లో ఒకదానిపై ఎఐ ప్రభావం

**–వోక్సెన్ విశ్వవిద్యాలయం గ్లోబల్ అధ్యయనం**

హైదరాబాద్,

కృత్రిమ మేధస్సు(ఎఐ) ఆధారంగా భారీ స్థాయిలో ఉద్యోగ వ్యవస్థ మార్పులకు భారత్ సిద్ధమవుతున్న వేళ, తాజా గ్లోబల్ అధ్యయనం కీలక విషయాన్ని వెల్లడించింది. సుమారు ప్రతి మూడు ఉద్యోగాల్లో ఒకదానిలో 50 శాతం కంటే ఎక్కువ పనులను జనరేటివ్ ఎఐ ద్వారా అభివృద్ధి(ఆగ్మెంటేషన్) చేసే అవకాశం ఉందని వోక్సెన్ విశ్వవిద్యాలయం ఎఐ రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ డా. హేమచంద్రన్ కే శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఇది భవిష్యత్తులో పని విధానాల్లో నిర్మాణాత్మక మార్పులకు దారి తీయనున్నదని సూచిస్తుందని అన్నారు. ఈ పరిశోధన అమెరికాలోని మిన్నెసోటా రాష్ట్ర ఉద్యోగ ధోరణులపై దృష్టి సారించినప్పటికీ, వేగంగా మారుతున్న భారత ఉద్యోగ మార్కెట్‌కు కూడా ఇది సమానంగా వర్తించనుందని తెలిపారు.

# నల్గొండలో "జనగణన" సందడి

**డిజిటల్ బాటలో దేశాభివృద్ధికి అడుగులు**

**మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు**

**ప్రజలందరూ సహకరించాలని కమిషనర్ శరత్ చంద్ర విజ్ఞప్తి**

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

దేశ భవిష్యత్తును, సంక్షేమ పథకాలను నిర్దేశించే కీలక ప్రక్రియ 'జనగణన'కు నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ సర్వం సిద్ధమైంది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణ పరిధిలో పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర ప్రకటించారు. ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని ఆయన కోరారు.

**గణాంకాల వేటలో భారీ యంత్రాంగం...**



నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిని మొత్తం 342 ఎన్యూమరేషన్ బ్లాకులుగా విభజించారు. శాస్త్రీయ పద్ధతిలో ప్రతి 800 మంది జనాభాకు ఒక ఎన్యూమరేటర్‌ను కేటాయించారు. మొత్తం ఎన్యూమరేటర్లు 377 మంది. సూపర్వైజర్లు 63 మంది. ఈ సిబ్బందికి ఇప్పటికే మున్సిపల్, జెడ్పీ కార్యాలయాల్లో మూడు విడతలుగా ( ఈనెల 18 నుండి 29 వరకు) మాస్టర్ ట్రైనర్ల ద్వారా సమగ్ర శిక్షణ పూర్తి చేస్తారు.

**మీ వివరాలు మీరే నమోదు చేసుకోండి....**

ఈసారి జనగణనలో సరికొత్తగా సెల్ఫ్ ఎన్యూమరేషన్ విధానాన్ని ప్రవేశపెట్టారు. ప్రజలు ఎవరి సహాయం లేకుండానే తమ మొబైల్ లేదా కంప్యూటర్ ద్వారా వివరాలను నమోదు చేసుకోవచ్చు. అందుబాటులో ఉండే తేదీలు ఏప్రిల్ 26 నుండి మే వరకు. ప్రక్రియ ద్వారా కేవలం 2--3 నిమిషాల్లో 34 అంశాలకు సంబంధించిన వివరాలను నమోదు చేయవచ్చు. ఎస్ ఈ ఐ డి నంబర్ వివరాలు సమర్పించగానే " హెచ్" అక్షరంతో ప్రారంభమయ్యే 11 అంకెల నంబర్ వస్తుంది. ఎన్యూమరేటర్ ఇంటికి వచ్చినప్పుడు ఈ నంబర్ చూపిస్తే సరిపోతుంది.

**-రెండు దశల్లో జనగణన షెడ్యూల్...**

ఈ భారీ సర్వే రెండు దశల్లో జరగనుంది.
మొదటి దశ మే 11 నుండి 9 జూన్ 2026 వరకు.
రెండవ దశ (జనాభా లెక్కింపు) ఫిబ్రవరి 9 నుండి 28 ఫిబ్రవరి 2027 వరకు.

**గోప్యతకు హామీ -- అభివృద్ధికి పునాది..**

గృహాలు, వృత్తులు, వ్యవసాయం, వ్యాపారాల వంటి అంశాలపై సేకరించే ఈ సమాచారం భవిష్యత్తు సంక్షేమ పథకాలకు కీలకం కానుంది. ప్రజలు అందించే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంటుంది. ఎలాంటి అపోహలు లేకుండా ప్రతి ఒక్కరూ నిజమైన వివరాలను అందించి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ స్పష్టం చేశారు. ఏవైనా సందేహాలు ఉంటే స్థానిక మున్సిపల్ కార్యాలయాన్ని లేదా ఎన్యూమరేటర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

# 108 అంబులెన్స్ సిబ్బందికి రిప్రెషర్ శిక్షణ తరగతులు;

**– క్షతగాత్రులను" గోల్డెన్ ఆవర్" లోపు అంబులెన్సులు ఆసుపత్రులకుచేరుస్తునాయి;**

**– ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ రవికుమార్‌లి**

**– జిల్లా ప్రజలకు ఉచిత అంబులెన్స్ సేవలు వినిగించుకోవాలి– సునీల్ కుమార్;**

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,25)

నారాయణపేటజిల్లా : నారాయణపేట జిల్లా వివిధ మండలల అంబులెన్స్ లో పనిచేస్తున్న ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్లకు ( ఆరు రోజుల శిక్షణ),డ్రైవర్లకు( రెండు రోజుల శిక్షణ) తరగతులు మహబూబ్నగర్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి లోని సెమినార్ హాల్లో జీవీకే ఈఎంఆర్ సంస్థ "ఎం ఎల్ సి విభాగానికి చెందిన పార్వతమ్మ ( శిక్షణ అధ్యాపకురాలు)గారి ఆధ్వర్యంలో ఈఎంటి (ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్) రిఫ్రెషర్ శిక్షణ అనేది అత్యవసర వైద్య సేవల్లో పనిచేసే నిపుణుల నైపుణ్యాలను మెరుగుపరచడానికి మరియు కొత్త వైద్య పద్ధతులను నేర్పడానికి నిర్వహించే ఒక ముఖ్యమైన ప్రోగ్రామ్. ఈఎంటి రిఫ్రెషర్ శిక్షణ ముఖ్య ఉద్దేశాలు:నైపుణ్యాల నవీకరణ ( అప్డేట్): సిపిఆర్, గాయాల నిర్వహణ ( వార్డ్కేర్), మరియు రోగిని తరలించే పద్ధతుల్లో తాజా మార్పులను నేర్పడం. కొత్త పరికరాల పరిజ్ఞానం: ఆధునిక అంబులెన్స్ పరికరాలను ఉపయోగించడంలో శిక్షణ. అత్యవసర పరిస్థితుల నిర్వహణ: గుండెపోటు, ప్రమాదాలు, శ్వాసకోశ సమస్యలు వంటి క్లిష్ట పరిస్థితుల్లో వేగంగా స్పందించడం. పలు అంశాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీగా నియమితులైన కోదండరాంని సత్కరించిన జన సమితి నేతలు:

హైదరాబాద్ : ఏప్రిల్ 25, ( అక్షర కలం న్యూస్ ):


ఎమ్మెల్సీగా నియమితులైన తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం ను పలువురు జన సమితి నేతలు సత్కరించారు. గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ఎం నరసయ్య ఆధ్వర్యంలో కార్యకర్తలు కోదండరామను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. జన సమితి కార్యాలయంలో కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున తరలివలసి కోదండరాంకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్, బీసీ జన సమితి కన్వీనర్ జస్వంత్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పల్లె వినయ్, రమేష్ ముదిరాజ్, రాష్ట్ర ఎస్సి సెల్ అధ్యక్షుడు చంద్రగిరి సత్యనారాయణ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ధారసత్యం, కార్యాలయ ఇన్చార్జి హనుమంత రెడ్డి, నగర ఉపాధ్యక్షులు జయపాల్ రెడ్డి ,లక్ష్మణ్, లీగల్ కన్వీనర్ కన్వీనర్ సయ్యద్ ఇస్మాయిల్, నాయకులు భూషణం, సదానంద్, మాణిక్యం, కన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.



# వంతారా ఎంతో వింతేరా! ..


## వింతైన ఆ జంతు ప్రపంచం చూసొద్దాం రండి!

చిన్న పిల్లలకి సహజంగానే జంతువులంటే ఆకర్షణ ఉంటుంది. వాటితో చాలా తొందరగా బంధాన్ని ఏర్పరచుకోగలుగుతారు. వాళ్ల కథల్లోనూ కార్టూన్లలోనూ కూడా ఎప్పుడూ అవే ఉంటాయి. వాటికి ఎలాంటి కష్టమొచ్చినా అయ్యో అని బాధపడిపోతుంటారు.అయితే, అలాంటి ఓ పిల్లాడి అనుబంధమే నేడు 200 ఏనుగులు సహా 2000 దాకా జంతువులను కాపాడే ఓ వన్యప్రాణి సంరక్షణా కేంద్రం ఏర్పాటుకు కారణమైంది. కొన్ని వందల మంది డాక్టర్లు, నిపుణులు వాటి బాగోగులు చూసుకునే బాటయింది. రిలయన్స్ సంస్థల అధినేత ముకేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీనే ఆ పిల్లవాడు. ఇక, వింతైన ఆ జంతు ప్రపంచమే గుజరాత్ రాష్ట్రపు జామ్ నగరలో ఉన్న 'వంతారా జూ'!అనంత్ అంబానీకి పన్నెండేండ్ల వయసులో తల్లి నీతాతో కలిసి ఓ ఊరికి వెళుతున్నాడు. అందమైన చెట్లు, పరిగెడుతున్నాయా అనిపించే ఊళ్లూ చూస్తూ కూర్చున్నాడు అనంత్. అదే దారిలో ఓ ఏనుగు పిల్ల కనిపించిందతనికి. ఇంకేం, ఎగిరి గంతేసినంత పనిచేశాడు. కానీ పరిశీలించి చూస్తే పాపం అది ఎంతో ఇబ్బందిగా నడుస్తున్నది. మావటి వాడు దాన్ని ఎలాగోలా తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నాడు.







అది చూసిన అనంత్ మనసు చలించిపోయింది. 'పాపం కదా అమ్మా%ొా% మనం పెంచుకుందామా దాన్ని' అని అడిగాడు. 'సరే నువ్వు జాగ్రత్తగా చూసుకుంటావా మరి'%ొా%అని అడిగింది తల్లి. 'అవునమ్మా%ొా% నేను దాన్ని బాగా చూసుకుంటాను%ొా%' అని చెప్పాడా పిల్లవాడు.అలా ఆ ఏనుగు పిల్ల అనంత్ దగ్గరికి చేరింది. 'దాన్ని తీసుకున్నప్పటికి కనీసం అది ఏం తింటుందో కూడా తెలీదు' అని చెబుతాడు అనంత్. 'మావటి వాడు ఏం చెబితే అదే పెట్టేవాళ్లం. దానికి ఏమైనా అయితే చికిత్స చేయించడానికి కూడా పెద్దగా నిపుణులు అందుబాటులో లేరు. అయితే ఇన్నాళ్లలో మేం చాలా నేర్చుకున్నాం. ఆ ఒక్క ఏనుగే కాదు, ఎన్నో ఆపదలో ఉన్న జంతువులు మా దగ్గర వచ్చి చేరాయి.మరెన్నో గాయాల పాలై, ప్రాణాపాయంలో ఉన్న జీవులు ఇక్కడ కోలుకుని ఆనందంగా ఆడుకుంటున్నాయి. వాటికోసం ఎంతో పరిశోధనలు చేసి వందల సంఖ్యలో నిపుణుల్ని నియమించాం. విభిన్న జాతుల జంతువులు ఇక్కడి అడవిలో చక్కగా తిరుగుతూ ఉండటం చూస్తే ఎవరికైనా ఆనందం కలుగుతుంది'%ొా% అని తన ఈ ముందడుగు గురించి చెబుతాడు అనంత్. ఇంతకీ వంతారా అంటే ఏమిటో చెప్పలేదు కదూ%ొా% స్టార్ ఆఫ్ ద ఫారెస్ట్%ొా% అడవి చుక్క అని అర్థం!వంతారాలో మొత్తం 43 విభిన్న జాతులకు చెందిన 2000 దాకా జంతువులు ఉన్నాయి. అందులో 200 ఏనుగులు ఉన్నాయి. మంచు చిరుతలు, తెల్ల పులులతో పాటు విభిన్న రకాల చిరుతలు, పులులు, సింహాలు ఇక్కడ తిరుగుతుంటాయి. అనేక రకాల పాములు, మొసళ్లు, జిరాఫీలు, జీబ్రాలు, హిప్పోలుభారత్ సహా ప్రపంచంలోని విభిన్నప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి చేరాయి. అంతేకాదు, అంతరించిపోతున్న జాతులుగా ఉన్న దేవాంగ పిల్లి, బట్టమేక పిట్ట, రాబందు, ఒకాపి, కారకల్ లాంటి జంతు, పక్షుజాతులెన్నో ఇక్కడ తమ ఉనికిని పెంపొందించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నాయి. గుజరాత్ రాష్ట్రంలోని జామ్ నగర్‌లో మొత్తం 3000 ఎకరాల్లో ఉన్న దీనిలో ఈ జీవులన్నీ తమ కోసం కేటాయించిన విశాలమైన ప్రాంగణాల్లో సంచరిస్తుంటాయి.అడవుల నరికివేత వల్ల తమ స్థావరాలను కోల్పోవడం, వేట, స్మగ్లింగ్%ొా%లాంటి రకరకాల ప్రమాదాలకు గురయిన జంతువులే ఇవన్నీ. వేరువేరు ఆరోగ్య సమస్యలతో వచ్చే వాటిని ఇక్కడి నిపుణులైన వైద్యులు పరిశీలిస్తారు. ప్రపంచంలోనే అగ్రశ్రేణి వైద్యులు, జంతు సంరక్షణ నిపుణులతో పాటు న్యూట్రీషనిస్టులు, పాథాలజిస్టుల్లాంటి 500 మంది అంకిత భావం కలిగిన నిపుణుల బృందం వీటి జబ్బులు, గాయాలను నయం చేసేందుకు పనిచేస్తున్నది.క్రూర జంతువులా, సాధు జంతువులా, సరీసృపాలా అన్నదాన్ని బట్టి అన్ని జంతువులకూ స్వేచ్ఛగా సంచరించేందుకు సరిపడా స్థలాన్ని కేటాయిస్తారు. వీటి బాగోగులు ఎప్పటికప్పుడు జాగ్రత్తగా చూసుకునేందుకు 2100 మంది దాకా ఉద్యోగులు ఉన్నారు. 75 యానిమల్ అంబులెన్సులు కూడా ఉన్నాయిక్కడ.వంతారాలో ప్రధాన ఆకర్షణ ఏనుగులే. ఇక్కడ ఉండే 200కు పైగా గజరాజుల సంరక్షణ కోసం 25000 చదరపు అడుగుల్లో ఆసుపత్రి కట్టారు. ఇది ప్రపంచంలోనే అతి పెద్దది. భారీగా ఉండే ఈ జంతువులకు ఆర్థరైటిస్‌లాంటి ఎముకల సమస్యలు ఏర్పడుతుంటాయి. దానికి హైడ్రోథెరపీ అని చేస్తారు. కాళ్ల సమస్యలు, కీళ్ల నొప్పులు ఉండే ఏనుగులు ఇక్కడి హైడ్రోథెరపీ పూల్స్‌లో కొన్ని గంటల పాటు సేదతీరి, సాంత్వన పొందుతుంటాయి.ఇవికాక, ముల్తానీ మట్టి మసాజ్, జకుజీ (బాత్ టబ్ థెరపీ)లాంటివీ వీటి కోసం ఏర్పాటు చేశారు. ఇక, ఇందులో నివసించే జంతువుల ఆరోగ్య పరీక్షల కోసం, శస్త్ర చికిత్సలు, ఇతర చికిత్సల కోసమూ ఏర్పాట్లున్నాయి. ఎక్కడికి కావాలంటే అక్కడికి తీసుకువెళ్లగలిగే పోర్టబుల్ ఎక్స్-రే, లేజర్ మెషీన్‌లు, సీటీ, ఎంఆర్ఐ యంత్రాలు, ఐసీయూ, డయాలిసిస్ కేంద్రం, పాథాలజీ ల్యాబ్, ఆపరేషన్ థియేటర్లు, హైపర్ బారిక్ ఆక్సిజన్ ఛాంబర్లు ఉంటాయి. అల్ట్రాసౌండ్, ఎండోస్కోపీలాంటివి పరీక్షలు చేసే పరికరాలూ ఇక్కడ ఉన్నాయి.కేవలం జంతువులను కాపాడి ఆరోగ్యాన్ని బాగు చేయడమే కాదు, వాటి గురించిన పరిశోధనలు జరిపే ప్రత్యేక విభాగమూ వంతారాలో ఏర్పాటయింది. ఆపదలో ఉన్న జంతువుల సంరక్షణ కోసం ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ (%×ఖజచీ%), వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ ఫర్ నేచర్ లతో కలిసి పనిచేస్తున్నది వంతారా.వివిధ దేశాల్లోని జంతు సంరక్షణ కేంద్రాలతో పాటు ముఖ్యంగా మెక్సికో, వెనెజుల్లాలో ఉన్న రెస్క్యూ సెంటర్ల భాగస్వామ్యమూ ఉంది. భారత్‌లోని నేషనల్ జూ అథారిటీతోనూ టై అప్ అయ్యింది వంతారా. దేశవ్యాప్తంగా జూ లను ఏర్పాటు చేసేందుకు మంతనాలు చేస్తున్నది. ఇటీవలే ప్రధాని అధికారికంగా ఓపెన్ చేసిన ఇది, త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానుంది.'ఆవులో మూడు కోట్ల దేవతలూ ఉంటారంటారు. నేను ప్రతి ప్రాణిలోనూ దేవుడిని చూస్తాను. వాటికి సేవ చేయడం నిజంగా అదృష్టంగా భావిస్తాను. ఎందుకంటే మనుషులకు సేవ చేసే వాళ్లు చాలామందే ఉంటారు. కానీ నోరులేని ఈ ప్రాణులకు సేవ చేసే వాళ్లు చాలా తక్కువ. అందుకే అలాంటి జంతువుల కోసం ఈ నా ముందడుగు ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాను.' అంటూ ప్రేమ పూర్వక గొంతుకతో చెబుతాడు అనంత్. ఆపద నుంచి గట్టెక్కిన ఎన్నో మూగజీవాలకు ఈ నీడ నిజంగా దేవుడి తోడే కదూ!







# విద్యార్థిని,విద్యార్థులు ప్రతిభను పెంపొందించుకోవాలి

ఎంఎల్ఏ.డా,,తెల్లం.వెంకటరావు, ఐటిడిఏ. పిఓ. బి.రాహుల్,



అక్షర కలం / భద్రాచలం

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులు చదువుకుంటూ తనకు నచ్చిన క్రీడలలో తర్ఫీదు పొంది నేషనల్ స్థాయిలో పాల్గొనడంతో పాటు కళల పట్ల కూడా మక్కువ చూపించిమీలోనిప్రతిభనునైపుణ్యాలను పదిమంది గుర్తుంచుకునే విధంగా ప్రయత్నం చేయాలని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. శనివారం నాడు భద్రాచలం పట్టణంలోని గిరిజన సంక్షేమశాఖబాలికలఆశ్రమపాఠశాలలో గిరిజన సంక్షేమ శాఖ ఐటీడీఏ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థుల వేసవి శిక్షణ శిబిరాల సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొని ఐటీడీఏ పీవో బి రాహుల్ తో కలిసి ఆయనప్రారంభించారు. ఈసం దర్భంగాభద్రాచలంశాసనసభ్యులు తెల్లం వెంకట్రావువిద్యార్థినీ,విద్యార్థులనుఉద్దేశి ంచిమాట్లాడుతూమీతల్లిదండ్రులుమాపిల్లలుబాగాచదివిప్రయోజకులవుతారనిఅనేనమ్మకముతోఉంటారనివారినమ్మకాన్నివమ్ముచేయకుండాతప్పనిసరిగా మీరందరూ బాగా చదివి వృద్ధిలోకి రావాలని,సమ్మర్ క్యాంపులునిర్వహించేది విద్యార్థిని, విద్యార్థులలో దాగివున్న ప్రతిభ మరియు నైపుణ్యాలను వెలికి తీసి వారిని ఉత్తములుగా తీర్చిదిద్దడానికి ఇటువంటి క్యాంపులు నిర్వహిస్తారని దానినివిద్యార్థిని,విద్యార్థులుసద్వినియోగం చేసుకోవాలని,అలాగేఇప్పటి నుండే భవిష్యత్తులో మీరు ఏమి కాదల్చుకున్నారో ఒక గోల్ అనేది మనసులో ఏర్పాటు చేసుకోవాలని, అందుకు తగినట్లు కష్టమైనపనినైనా ఇష్టంగాఎలాచేస్తామోఅలాగేచదువులో కూడా ముందుండాలని అన్నారు. అనంతరంఐటీడీఏపీవో.బి.రాహుల్, మాట్లాడుతూ ఈనెల ఇరవై ఐదు నుండి వచ్చే నెల తొమ్మిదో వ తేదీ వరకు పదిహేను రోజుల పాటు జరిగే సమ్మర్ క్యాంపులో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో చదివే విద్యార్థిని, విద్యార్థులు మీరు చదివే సబ్జెక్టులతో పాటు యోగ,డాన్స్,వివిధ క్రీడలు మరియు బొమ్మల పెయింటింగ్, కుట్లు,అల్లికలు,ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్, డాన్సింగ్,క్లాసికల్ డాన్స్,ఫోక్ డాన్స్, వ్యాసరచన పోటీలు,ఒక్క నిమిషం ప్రసంగాలు,దేశభక్తి గీతాలు పాడటం వంటి శిక్షణలు సరదా సరదాగాజరిగే కార్యక్రమాలు విద్యార్థిని విద్యార్థులు మంచిగానేర్చుకునేఅవకాశంవచ్చిందని, ఇటువంటి కళలు,కల్చరల్ యాక్టివిటీస్ నేర్చుకుంటే మనలో కాన్ఫిడెన్స్ పెరుగుతుందని,చదువులో ఎలా మంచి మార్కులు తెచ్చుకుంటామనీ పట్టుదలగా ఉంటామో,ఈ కళా నైపుణ్యం ఉన్నవారు పబ్లిక్ లోఎటువంటి భయం లేకుండా మాట్లాడడం అలాగే స్టేజ్ ఫియర్ లేకుండా మనలో కొత్త ఉత్సాహంతో మనసు ఉరకలువేస్తుందనిఅన్నారు. చదువులో రాణిస్తే ఎంత మంచి గుర్తింపు వస్తుందో,ఆటపాటలు, కల్చరల్ పట్లకూడామక్కువచూపించి బాగా నేర్చుకొని రాణిస్తే అంత గుర్తింపు వస్తుందని,ఈ పదిహేను రోజుల క్యాంపులో విద్యార్థినీ విద్యార్థులు తప్పనిసరిగా శిక్షణ తీసుకొని అశ్రద్ధ చేయకుండా ప్రతిరోజు మీ ఇంటి వద్ద రిహార్సల్ చేస్తూ ఉండాలని అన్నారు.

# ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కృషితో త్వరలోనే ఇండస్ట్రియల్ కారిడార్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25:



జిల్లాలోని మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని, ఆయన కృషితో త్వరలోనే ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్ తెలిపారు. శనివారం కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ లో నిర్వహించిన డివిజన్ సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాత వేంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నూతన ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ దర్ని మధుకర్ మాట్లాడుతూ, 15వ డివిజన్ లో కేటాయించిన ఇందిరమ్మ ఇండ్లు వేగవంతంగా పూర్తి అవుతున్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సహకారంతో మరిన్ని ఇండ్లు మంజూరు అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో 15వ డివిజన్ కార్పొరేటర్ చింతపండు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గోనె సంజయ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నార్ల మహేందర్, డివిజన్ స్పెషల్ అధికారి శంకర్, హౌసింగ్ బోర్డ్ ఏఈ చందు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# చిన్నారులు, గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25:

చిన్నారులు, గర్భిణుల ఆరోగ్యకరమైన భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ్ పక్వాడ 8వ విడత కార్యక్రమానికి జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, పోషణ్ పక్వాడ 8వ విడత కార్యక్రమం ఏప్రిల్ 9వ తేదీ నుండి 23వ తేదీ వరకు నిర్వహించడం జరిగిందని తెలిపారు. పిల్లలలో మొదటి 6 సంవత్సరాల కాలంలో మెదడు అభివృద్ధి గరిష్టంగా ఉంటుందని, ఈ విషయం ప్రధాన అంశంగా పరిగణలోకి తీసుకుని ప్రత్యేక దృష్టి సాధించడం జరిగిందని తెలిపారు. చిన్నారుల సమగ్ర అభివృద్ధికి పోషకాహారం అత్యవసరమని, గర్భిణి స్త్రీలు, చిన్నపిల్లలకు సరైన ఆహారం అందించడం ద్వారా ఆరోగ్యకరమైన భవిష్యత్తు నిర్మించవచ్చని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు. గర్భిణులు, బాలల పోషకాహారం పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, తొలి వేయి రోజులలో సరైన పోషణ, శిశు అభివృద్ధిపై దృష్టి సారించాలని, అంగన్వాడి కేంద్రాల ద్వారా ఆటల ఆధారిత విద్యను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. పోషణ పంచాయతీలు, సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, పిల్లలలో స్క్రీన్ టైమ్ తగ్గించే దిశగా తల్లిదండ్రులకు మార్గదర్శకాలు అందించాలని తెలిపారు.



# పేదలకు అండగా పోరాడిన నేత ఏలూరి

## కార్యకర్తలను వెన్నంటే నిలిచిన ధీశాలి

## గాంధీనగర్ ఏలూరి వర్ధంతి సభ

అక్షర కలం/ కారేపల్లి:



కారేపల్లి : అణచివేతకు గురవుతున్న పేదలకు అండగా ఉండి పోరాడిన నేత అమరజీవి ఏలూరి లక్ష్మీనారాయణ అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగుసత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు లు అన్నారు. ఏలూరి లక్ష్మీనారాయణ స్వగ్రామం కారేపల్లి మండలం గాంధీనగర్లో శనివారం ఆయన 34వ వర్ధంతిని నిర్వహించారు. ఏలూరి స్తూపానికి నాయకులు పూలమాలలు నివాళ్లు అర్పించారు. పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు కేసగాని రాశీమ్మూర్తి ఎగరవేశారు. ఈసందర్భంగా మండల కమిటీ సభ్యులు కేసగాని ఉపేందర్ అధ్యక్షతన జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ పార్టీ అప్పగించిన పనిని తూచతప్పకుండా ఆచరిస్తూ శత్రువుల దాడుల నుండి కార్యకర్తలను కాపాడుతూ వారి వెన్నంటే నిలిచిన ధీశాలి ఏలూరి అని కొనియాడారు. ప్రజలను చైతన్యం చేయటంలో ఏలూరి మించిన వారు లేరని అందుకే వ్యవసాయ కార్మిక సంఘానికి అఖిలభారత నాయకుడిగా గుర్తింపు పొందారన్నారు. బీజేపీ ఏలుబడిలో ప్రపంచ వ్యాప్తంగా భారతదేశ ప్రతిష్ట మసకబారుతుందన్నారు. స్వతంత్ర విధానం పక్కనపెట్టి అమెరికా తొత్తుగా నిలుస్తుందన్నారు. అధికార పీఠం నిలుపుకోవటానికి కుల,మత, ప్రాంతీయ విభేదాలను సృష్టించటం తప్ప ప్రజలకు, దేశానికి చేసింది ఏమి లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేక పవనాలు వీస్తున్నాయన్నారు. చేసిన హామీలు అమలు చేయటంలో వైఫల్యం చెందిందన్నారు. అరకొరగా రుణమాఫీ, రైతు భరోసా, అత్మీయ భరోసా అమలు, గ్యాస్ సబ్సిడీ, పంట కొనుగోలు కేంద్రాల తెరవటంలో వైఫల్యం కనిపిస్తుందన్నారు. కొత్తవాగ్ధానాలు ప్రజల ముందుకు తెచ్చి మభ్యపుచ్చాలని చూస్తున్నారన్నారని విమర్శించారు. పేదలకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించటమే ఏలూరికి మనమిచ్చే నివాళ్లు అని అన్నారు. 26వ తేదిన ఖమ్మంలో ఏలూరి జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ జరుగుతుందని దానిని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, వైరా డివిజన్ కమిటీ సభ్యులు బానోత్ బన్సీలాల్,కొండబోయిన ఉమావతి, మండల నాయకులు కరపటి సీతారాములు, రేగళ్ల మంగయ్య, ఎండి ఇస్మాయిల్, దాసరి మల్లయ్య, అజ్మీర శోభన్, కల్తీ రామచంద్రు, పండగ కొండయ్య, పోతర్ల నాగేశ్వరరావు, షేక్ సైదులు, ఎనమనగండ్ల రవి, బోజడ్ల గోవిందరావు, తేజావత్ చందర్, పూనెం బాబు, గోవర్ధనగిరి దశరథ, ఎరిపోతు ముత్యాలు, ఈసాల పగడయ్య, అడపా రామనాథం, గుండా వెంకటరెడ్డి వేముల రామ్మూర్తి, బత్తుల శ్రీనివాసరావు, చావా నాగేశ్వరరావు, జి ఉపేంద్రచారి ఇతరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులకు వృత్తి భద్రత కల్పించాలి



మందమర్రి, ఏప్రిల్ 25 అక్షర కలం:

తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జిఓ నెంబర్ 1272, జిఓ నెంబర్ 429 లను పరిగణలోకి తీసుకొని, ఆర్ఎంపి, పిఎంపి, గ్రామీణ వైద్యులకు చట్టబద్ధత కల్పించి, వృత్తి భద్రత కల్పించాలని తెలంగాణ రాష్ట్ర అనుభవ వైద్య సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు చొప్పరి శంకర్ ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి గాదాసు శంకర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రంగు రవీందర్ లు కోరారు. పట్టణ అనుభవ వైద్యుల సంఘం అధ్యక్షుడు గోనే గోవర్ధన్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గతంలో నిర్వహించిన శిక్షణ తరగతులను సమీక్షించి, వారికి సరైన గుర్తింపు ఇవ్వడంతో పాటు సరైన మార్గదర్శకాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు కట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అడ్డూరి సాంబమూర్తి, కోశాధికారి వేముల నరసయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ మంద తిరుమల్ రెడ్డి లు పాల్గొన్నారు.

# 140వ మే డే పోస్టర్ ఆవిష్కరణ



మందమర్రి, ఏప్రిల్ 25 అక్షర కలం:

పట్టణంలో శనివారం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులచే ఐఎఫ్టియు ఆధ్వర్యంలో 140వ మే డే వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకుడు ఎండి జాఫర్ మాట్లాడుతూ, మేడే స్ఫూర్తితో కార్మికులందరూ కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై, ఎనిమిది గంటల పని విధానం కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కార్మికులకు 30 వేల రూపాయల కనీస వేతనం చెల్లించాలని, పని ప్రదేశాలలో కనీస వసతులు కల్పించాలని, కాంట్రాక్టింగ్, అవుట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.

# పారదర్శకంగా క్వార్టర్ల కౌన్సెలింగ్

మందమర్రి, ఏప్రిల్ 25 అక్షర కలం:



ఏరియాలోని ఖాళీగా ఉన్న క్వార్టర్ల కేటాయింపు కొరకు సింగరేణి ఎన్సీడబ్ల్యుఏ ఉద్యోగులకు పారదర్శకంగా కౌన్సెలింగ్ నిర్వహించినట్లు సింగరేణి ఏరియా ఐఈడి డిజిఎం కిరణ్ కుమార్ తెలిపారు. శనివారం ఏరియాలోని సిఈఆర్ క్లబ్లో క్వార్టర్ల కొరకు దరఖాస్తు చేసుకున్న కార్మికులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏరియాలో ఖాళీగా ఉన్న క్వార్టర్ల కేటాయింపు కొరకు మందమర్రి, శ్రీరాంపూర్, బెల్లంపల్లి ఏరియాలకు 93 క్వార్టర్ లను ప్రకటించగా, వీటికి 158 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని, దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించి, నిబంధనలు, సీనియార్టీ ప్రకారం 19 మంది అర్హులైన ఉద్యోగులకు క్వార్టర్లను కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా సీనియర్ పర్సనల్ అధికారి ఎం కార్తీక్, సివిల్ మేనేజ్మెంట్ ఆర్ వీణ, పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణలో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25:

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జబితా సవరణలో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాములు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ప్రత్యేక ఉప పాలనాధికారి చంద్రకళ లతో కలిసి అన్ని మండలాల తహశీల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో మ్యాపింగ్ శాతాన్ని పెంపొందించడం అత్యవసరమని తెలిపారు. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన 2002 ఓటర్ల జాబితాలు లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లా, మండల స్థాయి అధికారులు తమ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులు (రెగ్యులర్, ఒప్పంద, పొరుగు సేవలు, దినసరి, ఇతరులు), వారి కుటుంబ సభ్యులు తాము నమోదు చేయబడిన పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన బూత్ స్థాయి అధికారులను సంప్రదించి 2002 ఓటర్ల జాబితాలో ఎన్నికల మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఫారం 6, 7, 8 ద్వారా అందిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరగా పరిష్కరించాలని, మరణించిన, ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్ల వివరాలను గుర్తించి ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పరిశీలించి వివరాలను ధ్రువీకరించి తొలగించాలని, సవరించాలని తెలిపారు. ఒకే నియోజకవర్గంలో చిరునామా మార్చుకున్న ఓటర్లకు నోటీసులు జారీ చేసి సరైన చిరునామాలో ఓటు నమోదు చేయాలని, ఇతర నియోజకవర్గాలు మారిన ఓటర్లను ప్రస్తుత జాబితా నుండి తొలగించాలని తెలిపారు. జిల్లాలో డబుల్ ఓటర్లను గుర్తించి తొలగించాలని, ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం పై ప్రజలలో అవగాహన కల్పించేందుకు దినపత్రికలు, స్థానిక ఛానల్లలో స్క్రోలింగ్ నిర్వహించాలని తెలిపారు. మున్సిపల్, గ్రామీణ ప్రాంతాలలో చెత్త సేకరణకు ఉపయోగించే వాహనాల ద్వారా టామ్ టామ్ ప్రచారం నిర్వహించి ఓటర్లను చైతన్యపరచాలని తెలిపారు. జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో కృషిచేసి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీబీనగర్ పెద్ద చెరువులో గుర్తు తెలియని మృతదేహం

అక్షర కలం బీబీనగర్



జాతీయ రహదారి పక్కన గల బీబీనగర్ పెద్ద చెరువులో శనివారం మృత దేహాన్ని పోలీసులు కనుగొన్నారు. పట్టణానికి చెందిన చికెన్ షాప్ యజమాని గంగాధర్ గుర్తించిన పోలీసులు, పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# దోమల వృద్ధి అరికట్టేందుకు పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మందమర్రి, ఏప్రిల్ 25 అక్షర కలం:

దోమల ద్వారా వ్యాప్తి చెందే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులను నిరోధించేందుకు దోమల వృద్ధిని అరికట్టాలని, ఇందు కొరకు ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ఊరు మందమర్రిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన శిబిరానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సుధాకర్ నాయక్, డాక్టర్ ప్రసాద్ లతో కలిసి హాజరై, కార్యక్రమ సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాధులకు చికిత్స అందుబాటులో ఉన్నప్పటికీ ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారా వ్యాధులను పూర్తిగా నిరోధించవచ్చని తెలిపారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, వర్షాకాలంలో మురుగు కాలువలలో నీరు నిల్వ ఉండకుండా ప్రవహించేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. దోమల అభివృద్ధిని అరికట్టేందుకు బ్లీచింగ్ పిచికారి, ఆయిల్ బాల్స్, స్ప్రే కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలని, డ్రై డే కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రజలను ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వ్యాధుల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించాలని, గ్రామపంచాయతీ, మున్సిపాలిటీలలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. గ్రామీణ గిరిజన ప్రాంతాలలో ప్రభావిత ప్రాంతాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని, ఇంటి పరిసరాలలో నీరు నిలువ ఉండే ప్రదేశాలను గుర్తించి వాటిని తొలగించాలని, వీధులన్నీ శుభ్రంగా ఉంచాలని, మురుగు కాలువలలో చెత్తాచెదారం తొలగించాలని తెలిపారు. మలేరియా పరీక్ష కొరకు ఆరోగ్య కార్యకర్తల దగ్గర ఉచిత రక్త పరీక్ష కిట్ల ద్వారా చర్యలు చేపట్టి, ఉచిత మందుల సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. వేసవిలో ఉష్ణోగ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు సమయపాలన పాటిస్తూ తగు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని, వడదెబ్బకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

# బాల్య వివాహాలు అరికట్టడం అందరి బాధ్యత




గద్వాల్ అక్షర కలం

బాల్యవివాహాల నిర్మూలన లక్ష్యంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గుంటిపల్లి గ్రామ పంచాయతీ ప్రాంగణంలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సమాజంలో బాల్యవివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలు, చట్టపరమైన నిబంధనలు, పిల్లల హక్కుల పరిరక్షణపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి. రాజేందర్ మాట్లాడుతూ, బాల్యవివాహాలు పిల్లల భవిష్యత్తును దెబ్బతీసే సామాజిక సమస్య అని పేర్కొన్నారు. చిన్న వయసులో వివాహం జరగడం వల్ల పిల్లల విద్య మధ్యలోనే ఆగిపోవడం, ముఖ్యంగా బాలికల ఆరోగ్యం మరియు మానసిక స్థితిపై ప్రతికూల ప్రభావం పడుతుందని వివరించారు. బాల్యం అనేది చదువు, ఎదుగుదల, వ్యక్తిత్వ వికాసానికి కీలక దశ అని, ఆ దశలో వివాహ బంధంలోకి నెట్టడం వారి హక్కుల ఉల్లంఘనతో సమానమని తెలిపారు. అలాగే భారతదేశంలో అమల్లో ఉన్న బాల్యవివాహాల నిరోధక చట్టాల గురించి అవగాహన కల్పిస్తూ, అబ్బాయికి కనీస వివాహ వయస్సు 21 సంవత్సరాలు, అమ్మాయికి 18 సంవత్సరాలు అని గుర్తుచేశారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు. బాల్యవివాహాలను అరికట్టడంలో సమాజంలోని ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని, పిల్లల విద్యను ప్రోత్సహించడం ద్వారా మాత్రమే ఈ సమస్యను పూర్తిగా నిర్మూలించవచ్చని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ శ్రీనివాసులు, లక్ష్మన్న స్వామి, సర్పంచ్ శివకుమార్, పంచాయతీ సెక్రెటరీ శశికళ పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్ సిబ్బందికి రిఫ్రెషర్ శిక్షణ తరగతులు;

- క్షతగాత్రులను" గోల్డెన్ ఆవర్" లోపు అంబులెన్సులు ఆసుపత్రులకుచేరుస్తునాయి;
- ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ రవికుమార్‌లి
- జిల్లా ప్రజలకు ఉచిత అంబులెన్స్ సేవలు వినిగించుకోవాలి- సునీల్ కుమార్;




(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,25)

నారాయణపేటజిల్లా : నారాయణపేట జిల్లా వివిధ మండలల అంబులెన్స్ లో పనిచేస్తున్న ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్లకు ( ఆరు రోజుల శిక్షణ),డ్రైవర్లకు( రెండు రోజుల శిక్షణ) తరగతులు మహబూబ్నగర్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి లోని సెమినార్ హాల్లో జీవీకే ఈఎంఆర్ సంస్థ "ఎం ఎల్ సి విభాగానికి చెందిన పార్వతమ్మ ( శిక్షణ అధ్యాపకురాలు)గారి ఆధ్వర్యంలో ఈఎంటి (ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్) రిఫ్రెషర్ శిక్షణ అనేది అత్యవసర వైద్య సేవల్లో పనిచేసే నిపుణుల నైపుణ్యాలను మెరుగుపరచడానికి మరియు కొత్త వైద్య పద్ధతులను నేర్పడానికి నిర్వహించే ఒక ముఖ్యమైన ప్రోగ్రామ్. ఈఎంటి రిఫ్రెషర్ శిక్షణ ముఖ్య ఉద్దేశాలు:నైపుణ్యాల నవీకరణ ( అప్డేట్): సిపిఆర్, గాయాల నిర్వహణ ( వార్డ్కేర్), మరియు రోగిని తరలించే పద్ధతుల్లో తాజా మార్పులను నేర్పడం.కొత్త పరికరాల పరిజ్ఞానం: ఆధునిక అంబులెన్స్ పరికరాలను ఉపయోగించడంలో శిక్షణ.అత్యవసర పరిస్థితుల నిర్వహణ: గుండెపోటు, ప్రమాదాలు, శ్వాసకోశ సమస్యలు వంటి క్లిష్ట పరిస్థితుల్లో వేగంగా స్పందించడం. పలు అంశాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్యూమరేటర్స్ అలాట్మెంట్‌లో అవకతవకలు... ఆందోళనకు సిద్ధమైన ఉపాధ్యాయ సంఘాలు!

గండీడ్. ఏప్రిల్ 25 .అక్షర కలం :

జనాభా లెక్కలు--2027 (సెన్సస్) కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్ల నియామకాలలో తీవ్ర అవకతవకలు చోటుచేసుకున్నాయని ఉపాధ్యాయ సంఘాల నాయకులు



ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్ఎల్బీ (హౌస్ లిస్టింగ్ బ్లాక్) కేటాయింపుల్లో ఎలాంటి ప్రామాణికత లేకుండా, ఒక చోట సీనియారిటీని పరిగణలోకి తీసుకోగా, మరొక చోట వర్కింగ్ ప్లేస్ ఆధారంగా, ఇంకొన్ని ప్రాంతాల్లో విభిన్న విధానాలతో అలాట్మెంట్లు చేయడం ఆశ్చర్యానికి గురిచేస్తోందన్నారు. ఇలాంటి అసమాన విధానాల వల్ల ఉపాధ్యాయుల్లో అసంతృప్తి నెలకొంది. గ్రామపంచాయతీ యూనిట్‌ను ప్రామాణికంగా తీసుకొని, వర్కింగ్ ప్లేస్‌లో సీనియారిటీ ఆధారంగా ఎన్యూమరేటర్లను కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. సీనియర్లను పక్కన పెట్టి జూనియర్లకు ప్రాధాన్యత ఇవ్వడం అన్యాయమని మండిపడ్డారు. ప్రస్తుతం జరిగిన అవకతవకలతో కూడిన అలాట్మెంట్లను తక్షణమే రద్దు చేసి, పారదర్శకంగా మళ్లీ కొత్తగా కేటాయింపులు చేపట్టాలని కోరారు. లేనిపక్షంలో ఎంఆర్ఓ కార్యాలయం ముట్టడికి దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.ఆర్.టి.యు టీఎస్, ఎస్.టి.యు, టి.ఎస్.యు.టి.ఎఫ్, టి.పి.యు.ఎస్, పి.ఆర్.టి.యు తెలంగాణ, టి.ఎస్.సి.పి.ఎస్.ఈ.యు నాయకులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దోమల నివారణతోనే మలేరియాకు అడ్డుకట్ట.




గద్వాల్ అక్షర కలం

దోమలను సంపూర్ణంగా నివారించినప్పుడే మలేరియా వ్యాధికి అడ్డుకట్ట వేసినట్లు అవుతుందని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని శనివారం జోగులాంబ గద్వాల జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పాత డిఎంహెచ్ఓ కార్యాలయం వద్ద అదనపు కలెక్టర్ నర్సింగరావు ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. మలేరియా దినోత్సవ నినాదాలతో వైద్యాధికారులు, ఆశా కార్యకర్తలు పురవీధుల మీదుగా తిరిగి పాత డీఎంహెచ్ఓ కార్యాలయంకు చేరుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నర్సింగరావు మాట్లాడుతూ ప్రపంచ మలేరియా దినోత్సవంను ఏప్రిల్ 25న ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏట నిర్వహిస్తారని మలేరియా వ్యాధి నిర్మూలన, ప్రజలలో ఈ వ్యాధి పట్ల అవగాహన కలిపించడం ఈ దినోత్సవ ముఖ్యోద్దేశ్యంగా పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా 106 దేశాల్లో ఏటా 3.3 బిలియన్ ప్రజలు మలేరియా బారిన పడుతున్నారన్నారు. 2012లో మలేరియా వలన 6,27,000 మంది మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. మలేరియా 'అనాఫిలిస్' అనే ఆడ దోమ కుట్టడం వల్ల వ్యాపిస్తుందనీ, దోమలు పెరగరాదంటే మన పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. పాత టైర్లు, కుండలు, కూలర్లలో నీటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. దోమలు ఇంట్లోకి రాకుండా కిటికీలకు మెష్‌లు అమర్చుకోవడం, దోమ తెరలు వాడటం ఎంతో అవసరమని తెలియజేశారు.
సాయంత్రం వేళల్లో బయటకు వెళ్లేటప్పుడు శరీరం పూర్తిగా కప్పబడేలా దుస్తులు ధరించాలనీ, దోమలు కుట్టకుండా ఉండేందుకు క్రీములు లేదా సహజ సిద్ధమైన వేప నూనె వంటివి రాసుకోవాలన్నారు. పిల్లలు, గర్భిణీ స్త్రీల విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తీవ్రమైన చలితో కూడిన జ్వరం, తలనొప్పి, వాంతులు, ఒళ్లు నొప్పులు మలేరియా ప్రధాన లక్షణాలని తెలిపారు. జ్వరం వచ్చినప్పుడు మందులు వాడినప్పటికీ తగ్గకపోతే సాధారణ జ్వరం అని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రారంభ దశలో గుర్తిస్తే మలేరియా వ్యాధిని త్వరగా నయం చేయవచ్చన్నారు. రక్త పరీక్షలో మలేరియా అని తేలితే వైద్యులు సూచించిన మందులను సరైన సమయంలో వాడాలనీ, జ్వరం తగ్గగానే మందులు ఆపేయకూడదన్నారు. కోర్సు పూర్తిగా వాడకపోతే శరీరంలోని పరాన్నజీవులు మళ్ళీ యాక్టివ్ అయ్యే ప్రమాదం ఉందని, ప్రజలు మలేరియాపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ సంధ్య కిరణ్మయి, మెడికల్ అధికారి ప్రియాంక, సబ్ యూనిట్ అధికారి శివన్న, ఎన్సిడి జిల్లా కోఆర్డినేటర్ శ్యాంసుందర్, సీసీ వెంకటేష్, ఏఎస్ఓ తిరుమలేష్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ మధుసూదన్ రెడ్డి, ఎంసిహెచ్ సూపర్వైజర్స్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సంస్థా గత నిర్మాణంపై కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు దృష్టి సారించాలి.- - పులి సైదులు.



అక్షర కలం / ఇల్లెందు.

మన కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలలోనికి బలంగా తిసుకువెళ్ళాలని ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ ముఖ్య నాయకులు క్రియాశీలక కార్యకర్తలు దృష్టి సారించాలని ఇల్లందు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పులి సైదులు పేర్కొన్నారు. ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదేశాల మేరకు శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు పులి సైదులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి సైదులు మాట్లాడుతూ మన ప్రజా ప్రభుత్వం పట్ల ఆకర్షితులైన వారిని మన పార్టీలోనికి ఆహ్వానించి సముచిత స్థానం కల్పిద్ధామన్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణంపై చర్చించి,ప్రజా ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలలోనికి బలంగా తీసుకువెళ్లాలని అప్పుడే కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు ఆకర్షితులు అవుతారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గత ప్రభుత్వాల కంటే ప్రజలకు మహిళలకు మిన్నగా అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన విషయాల గురించి ప్రతి నాయకుడు ప్రతి కార్యకర్త ప్రజలలోకి బలంగా తీసుకెళ్లాలని తీర్మానించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ మరో 10 కాలాలపాటు రాష్ట్రంలో అధికారంలో ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ ప్రతి నాయకుడు ప్రతి క్రియాశీలక కార్యకర్త సైనికుడు మాదిరిగా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటూ ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని ప్రజలకు చేరవేయాలని ఆయన తెలిపారు. గ్రామస్థాయి నుండి మండల స్థాయి గ్రామపంచాయతీ వారిగా ముఖ్య నాయకులంతా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పట్ల ఇందిరమ్మ రాజ్యం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరంగా చెప్పాలని అప్పుడే పార్టీ గ్రామస్థాయి నుండి బలోపేతం అవుతుందన్నారు. మండలంలోని 29 గ్రామ పంచాయతీ నుండి హాజరైన ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ మండల రాంమహేష్,మాజీ ఎంపీపీ మోకాళ్ళ వెంకటమ్మ,మాజీ సొసైటి చైర్మన్ మెట్ల క్రిష్ణ, మాజీ సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, ఇల్లందు బి బ్లాక్ అధ్యక్షులు సామ్రాట్, నాయకులు తాటి భిక్షం మూతి కృష్ణ కిన్నెర నరసయ్య,అరెం కిరణ్,ఎట్టి హరికృష్ణ,పూనెం సురేందర్, పలు గ్రామాల సర్పంచులు, ముఖ్య పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమ్మెకు మద్దతు ఇచ్చిన ఇల్లందు బిఆర్ఎస్ నాయకులను కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఆర్టీసీ కార్మికులు.



అక్షర కలం / ఇల్లెందు.

ఆర్టీసీ కార్మికుల సమ్మెకు మద్దతు ఇచ్చి భరోసా కల్పించిన ఇల్లెందు బిఆర్ఎస్ నాయకులను కలిసి ఆర్టీసీ కార్మికులు శనివారం తెలిపారు. ఆర్ టి సి కార్మికుల డిమాండ్స్ చాలావరకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించినందున శనివారం ఉదయం నుండి ఆర్టీసీ కార్మికులు సమ్మె విరమించి డ్యూటీలో పాల్గొన్న సందర్భంగా వారి సమ్మెకు మద్దతు ప్రకటించిన బి .ఆర్.ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దిండిగాల రాజేందర్ కార్యాలయమునకు ఆర్టీసీ జేఏసీ నాయకులు విచ్చేసి మిఠాయి తినిపించి బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేయచేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులకు వారి సమ్మె విజయవంతమై నందుకు టిఆర్ఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేయచేశారు. ఈకార్యక్రమంలో జేఏసీ నాయకులు వి.నాగరాజు ,పి.కృష్ణయ్య , ఎస్డిఎస్ అలీ, బి హనుమ , పి. లక్ష్మణరావు , టి. శ్రీధర్ మరియు బి ఎన్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నేను కూడా జిమ్ చేస్తాను...

మీ పట్టుదల చూస్తుంటే గర్వంగా ఉంది డీఎస్పీ వంగా రవీందర్ రెడ్డి

అక్షర కలం/ పినపాక.

సాధారణంగా 50 ఏళ్లు దాటితే విశ్రాంతి కోరుకుంటారు కానీ, ఆ వయసులోనూ ఇనుప గడ్డల్లాంటి కండలు పెంచి,రాష్ట్ర స్థాయిలో బంగారు పతకాలు సాధించిన మణుగూరు యోధులను చూసి స్థానిక డీఎస్పీ ఫిదా అయ్యారు. మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లాలో జరిగిన "తెలంగాణ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ క్లాసిక్ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్-2026"లో సత్తా చాటిన విజేతలకు రవీందర్ రెడ్డి మాస్టర్-2 విభాగంలో స్వర్ణ పతకం(గోల్డ్ మెడల్),అబ్బాస్ మాస్టర్-4 విభాగంలో ప్రథమ బహుమతి (గోల్డ్ మెడల్) , దుర్గేష్ మాస్టర్-4 విభాగంలో ద్వితీయ బహుమతి (సిల్వర్ మెడల్), డీఎస్పీ శనివారం తన కార్యాలయానికి సాదరంగా ఆహ్వానించి గౌరవించారు. అనంతరం విజేతలకు శాలువాలు కప్పి,పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో డీఎస్పీ క్రీడాకారులతో ఎంతో ఆత్మీయంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు "ఈ వయసులో కూడా మీరు పడుతున్న కష్టం చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. వయసు అనేది కేవలం ఒక అంకె



మాత్రమేనని మీరు నిరూపించారు. నిజానికి నేను కూడా క్రమం తప్పకుండా జిమ్ చేస్తూ ఉంటాను. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపే వారు,కష్టపడి వ్యాయామం చేసే వారంటే నాకు వ్యక్తిగతంగా చాలా ఇష్టం. స్వయంగా వారికి స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు. పోలీసు శాఖ తరపున మీకు ఎప్పుడూ మద్దతు ఉంటుందని, భవిష్యత్తులో మరిన్ని జాతీయ స్థాయి పతకాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులైనప్పటికీ,యువతకు ఆదర్శంగా నిలుస్తున్న ఈ క్రీడాకారు లను తీర్చిదిద్దిన స్కై జిమ్ నిర్వాహకులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా కొనియాడారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతం నుండి వెళ్లి, రాష్ట్ర రాజధానిలో మణుగూరు సత్తా చాటడం మా అందరికీ గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితో పాటు పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

# లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం.



అక్షర కలం/ పినపాక.

అశ్వాపురం మండలం మారెళ్ళపాడు గ్రామంలో కొనసాగుతున్న లిఫ్ట్ ఇరిగేషన్ పనులను శనివారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని అధికారులతో సమీక్షించి, పనులను నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులకు సాగునీరు సమృద్ధిగా అందించేందుకు ఈ ప్రాజెక్ట్ ఎంతో కీలకమని పేర్కొంటూ,రైతుల సమస్యలను తెలుసుకుని పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత ప్రాంతీయ వ్యవసాయాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఓరుగంటి బిక్ష్మయ్య సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, ఊసా అనిల్ కుమార్,కోమటిరెడ్డి వెంకటరెడ్డి,సర్పంచ్ లు యేనిక ఉషారాణి,తెల్లం నాగమణి,మచ్చా నరసింహ రావు,సబ్కా పిచ్చయ్య, నాయకులు మాదినేని రాంబాబు, తుక్కాని మధుసూదన్ రెడ్డి, లంకమల్ల కొండలరావు,తూము వీరరాఘవులు,బరాజు సంపత్ కుమార్, బేతం రామకృష్ణ, బచ్చు వెంకటరమణ, శర్ఫుద్దిన్, యేనిక రవి, సోడే వెంకటేశ్వర్లు, గొల్లపల్లి నరేష్, వేముల విజయ్, రావులపల్లి వెంకటనర్సయ్య, నూకల సంపత్, గుండ్రెడ్డి శ్రీనివాసరెడ్డి,కోలా శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం కోర్టు ఆవరణలో మౌలిక సదుపాయాలు కల్పించాలి.

అక్షర కలం / భద్రాచలం

భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మరియు అడిషనల్ కోర్టుప్రాంగణంలోకక్షిదారులు,న్యాయవాదులుఎదుర్కొంటున్నసమస్యలను పరిష్కరించాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మరియు సెషన్స్ జడ్జి జి.ప్రేమలత కిభద్రాచలం బార్ అసోసియేషన్ ప్రతినిధులు శనివారంవినతిపత్రాన్నిసమర్పించారు. ఈసందర్భంగాబార్ అసోసియేషన్ సభ్యులుజడ్జినిమర్యాదపూర్వకంగా కలిసి,కోర్టుఆవరణలోఉన్నఇబ్బందులను వారి దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా దూర ప్రాంతాల నుండి వచ్చే కక్షిదారుల సౌకర్యార్థం కోర్టు ప్రాంగణంలో కోర్టుకు వచ్చే ప్రజల కోసం నాణ్యమైన ఆహారం,



అందుబాటులో ఉండేలా క్యాంటీన్ ఏర్పాటు చేయాలని,అత్యవసర పత్రాల నకళ్ల కోసం బయటకు వెళ్లకుండా ప్రాంగణంలోనే జిరాక్స్ మిషన్ అందుబాటులో ఉంచాలని . న్యాయవాదులకు,కక్షిదారులకుఅవసరమైన ఇతర కార్యాలయ పనుల కోసం తగిన వసతులు కల్పించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు,కొడాలి.శ్రీనివాసన్, ఉపాధ్యక్షులు సున్నం.రమేష్, జనరల్ సెక్రటరీపూసాల.శ్రీనివాసాచారి, జాయింట్ సెక్రటరీ టి.లలిత,లైబ్రరీ సెక్రటరీపగడాల.కవిత,లేడీరిప్రజెంటేటివ్ ఎం.తరుణి,మాజీ అధ్యక్షులు కోట.దేవదానం,సీనియర్ న్యాయవాదులు పోకల.మోహన్ కృష్ణ,ఆశ్రిత,మరియు ఇతరసభ్యులు పాల్గొన్నారు. వినతిపత్రంపైస్పందించిన జిల్లా జడ్జి ఈ సమస్యలను సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# బాల్య వివాహాలపై కట్టడి -- బాలికల సాధికారతే లక్ష్యం

## జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో అవగాహన శిబిరం విజయవంతం





**మహబూబ్‌నగర్. ఏప్రిల్ 25 అక్షర కలం :**

బాల్య వివాహాల నిర్మూలనతో పాటు బాలికల సాధికారతకు సమాజం మొత్తం కట్టుబడి పనిచేయాల్సిన అవసరం ఉందని జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి డి. ఇందిరా పేర్కొన్నారు. జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర బాలికల గృహం ప్రాంగణంలో నిర్వహించిన న్యాయ అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. గౌరవనీయులైన అధ్యక్షుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ న్యాయ సేవా సంస్థ చేపట్టిన "ఆశా -- అవగాహన, సహాయం, మద్దతు, చర్య" కార్యక్రమంలో భాగంగా ఈ అవగాహన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బాల్య వివాహాల వల్ల బాలికల భవిష్యత్తుపై పడే ప్రతికూల ప్రభావాలు, ఆరోగ్యపరమైన సమస్యలు, విద్యలో అంతరాయం, సామాజిక అభివృద్ధిపై కలిగే దుష్ప్రభావాలను వివరించారు. బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని, వాటిలో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకునే నిబంధనలు ఉన్నాయని స్పష్టం చేశారు. బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, బాలికల విద్యను ప్రోత్సహించడం ద్వారా సమాజంలో స్థిరమైన మార్పు సాధ్యమవుతుందని ఆమె వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సరైన నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. బాల్య వివాహాల నివారణలో గ్రామ స్థాయి సిబ్బంది, మహిళా సంఘాలు, అంగన్వాడీ కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజల్లో న్యాయ అవగాహన పెంపొందించేందుకు జిల్లా న్యాయ సేవా సంస్థ నిరంతరం వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తోందని, ముఖ్యంగా బాలల రక్షణ, మహిళల హక్కులు, సామాజిక న్యాయం అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సంక్షేమ అధికారి జరీనా బేగం, పట్టణ బాలల అభివృద్ధి ప్రాజెక్టు అధికారి రాధిక, పర్యవేక్షకులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కార్యక్రమం ముగింపులో బాల్య వివాహాలను అరికట్టేందుకు సమాజం మొత్తం కలిసి పనిచేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.

# ఈఏపీసెట్‌లో రాణించేందుకు దిశా నిర్దేశం

**మాక్ టెస్ట్‌లతో విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపు -- 92 మందికి పరీక్ష నిర్వహణ**

**పయనీర్ కార్యక్రమంతో ఉచిత శిక్షణ.. గతంలో 116 మందికి ఉత్తమ ర్యాంకులు**

మహబూబ్‌నగర్. ఏప్రిల్ 25.అక్షర కలం : పోటీ పరీక్షలలో ప్రతిభ కనబరచాలంటే ముందస్తు ప్రణాళిక, సరైన శిక్షణ అవసరమని, అదే దిశగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ఈఏపీసెట్ మాక్ టెస్ట్‌లు కీలకంగా మారుతున్నాయని జిల్లా ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ పేర్కొన్నారు. విద్యార్థులకు ఆన్‌లైన్ ప్రవేశ పరీక్షలపై పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా మాక్ టెస్ట్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సహకారంతో అమలవుతున్న "పయనీర్" కార్యక్రమం ద్వారా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉచితంగా శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ఉన్నత విద్యలో అవకాశాలను విస్తరించడమే లక్ష్యంగా కొనసాగుతోందన్నారు. ఈ నేపథ్యంలో జయప్రకాశ్ నారాయణ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (జేపీఎన్‌సీఈ)లో 92 మంది విద్యార్థులకు మాక్ టెస్ట్ నిర్వహించారు. పరీక్షను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించి, అసలు ఈఏపీసెట్ పరీక్ష అనుభూతిని విద్యార్థులకు కల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రశ్నాపత్రం రూపకల్పన నుంచి సమాధానాల ఎంపిక వరకు ప్రతి దశను అసలు పరీక్షకు అనుగుణంగా రూపొందించినట్లు వెల్లడించారు.

**దీర్ఘకాలిక, తక్కువకాలిక శిక్షణ**

విద్యాసంవత్సరం ప్రారంభం నుంచే అనుభవజ్ఞులైన అధ్యాపకులతో దీర్ఘకాలిక శిక్షణ అందిస్తున్నామని, పాఠ్యాంశాలపై పటిష్టమైన పట్టు సాధించేలా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షల అనంతరం తక్కువకాలిక శిక్షణ ద్వారా పరీక్షా వ్యూహాలు, సమయ నిర్వహణ, ప్రశ్నల ఎంపిక వంటి అంశాలపై ప్రత్యేకంగా మార్గదర్శనం చేస్తున్నామని చెప్పారు.

**ఆత్మవిశ్వాసం పెంపే లక్ష్యం**

మాక్ టెస్ట్‌ల ద్వారా విద్యార్థులు ఆన్‌లైన్ పరీక్షల విధానాన్ని అవగాహన చేసుకోవడమే కాకుండా, తమ బలహీనతలను గుర్తించి మెరుగుపరుచుకునే అవకాశం లభిస్తుందని గుండా మనోహర్ వివరించారు. ఈ విధానం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, పరీక్షలపై ఉన్న భయాన్ని తొలగించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.

**గత ఫలితాలు ప్రేరణగా**

గత సంవత్సరం నిర్వహించిన ఈఏపీసెట్‌లో ఈ కార్యక్రమం ద్వారా శిక్షణ పొందిన 116 మంది విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించి, ఇంజనీరింగ్, ఫార్మసీ, వ్యవసాయ కోర్సుల్లో ఉచిత సీట్లు పొందినట్లు ఆయన వెల్లడించారు. ఇది పయనీర్ కార్యక్రమం ప్రభావాన్ని స్పష్టంగా తెలియజేస్తుందని అన్నారు.

**నిపుణుల సూచనలు**

ఈ సందర్భంగా జేపీఎన్‌సీఈ చైర్మన్ రవికుమార్ మాట్లాడుతూ, ఆన్‌లైన్ పరీక్షల్లో ప్రశ్నలను శాంతంగా చదివి, సమయాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం వల్ల తప్పిదాలు జరిగే అవకాశముందని హెచ్చరించారు. ప్రతి ప్రశ్నకు సమాధానం ఇచ్చే ముందు రెండు సార్లు ఆలోచించాలని విద్యార్థులకు సూచించారు.
విద్యార్థులకు అందిస్తున్న ఈ విధమైన శిక్షణ, మాక్ టెస్ట్‌ల ద్వారా పోటీ పరీక్షల్లో విజయం సాధించే మార్గం సుగమమవుతోందని, విద్యా సేవలను ఎమ్మెల్యే అభినందించారు.



# రాజకీయాలకు అతీతంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు...

**- రాయిగూడెం 'ప్రజా దర్బార్'లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడి**

**- న్యాయమైన సమస్య అయితే పరిష్కరించే బాధ్యత తనదేనని హామీ**



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

నేలకొండపల్లి (రాయిగూడెం) : ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదన్నదే ఈ ప్రజా ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పాలేరు నియోజకవర్గంలో వినూత్నంగా చేపట్టిన 'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని శనివారం రాయిగూడెం క్లస్టర్ పరిధిలో నిర్వహించారు. రాయిగూడెం, అజయ్‌తండా, చెరువుమాదారం, మంగాపురం తండా, అప్పలనరసింహాపురం, బుద్ధారం, కట్టుకాచారం, కొంగర, రాజారాంపేట, భైరవునిపల్లి గ్రామ పంచాయతీలకు చెందిన ప్రజలతో మంత్రి పొంగులేటి ముఖాముఖి భేటీ అయ్యారు.

**– పారదర్శక పాలన – ప్రజల ముంగిటకే యంత్రాంగం**

గతంలో ప్రజలు తమ గోడు చెప్పుకోవడానికి సరైన వేదిక లేక ఇబ్బందులు పడ్డారని, కానీ నేడు అధికారులే ప్రజల వద్దకు వచ్చి సమస్యలు వింటున్నారని మంత్రి తెలిపారు. "ఇది కేవలం ఒక రోజు కార్యక్రమం కాదు, నిరంతరం జరిగే ప్రక్రియ. మీ కష్టాలను వినే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి ఉంది కాబట్టే ధైర్యంగా మీ మధ్యకు రాగలుగుతున్నాం" అని ఆయన పేర్కొన్నారు.

**– క్లస్టర్ల వారీగా.. క్షుణ్ణంగా పరిష్కారం**



ప్రజా దర్బార్‌ను కేవలం సభలా కాకుండా, ప్రతి పంచాయతీకి ఒక క్లాస్‌రూమ్ కేటాయించి అధికారులను కూర్చోబెట్టడం ద్వారా సమస్యలను లోతుగా అధ్యయనం చేస్తున్నామని చెప్పారు. స్పాట్‌లోనే పరిష్కరించే వీలున్న సమస్యలను వెంటనే తేల్చేయాలని, మిగిలిన వాటికి వారం, నెల, మూడు నెలల చొప్పున గడువు నిర్ణయించి పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

**– రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి**

"రాజకీయాలు ఎన్నికల వరకే. గెలిచిన తర్వాత ప్రభుత్వం అందరిది. అడిగిన పని న్యాయమైనదైతే, ప్రజలకు ఉపయోగపడేదైతే తప్పకుండా పూర్తి చేస్తాం" అని మంత్రి వివరించారు. ఈ నియోజకవర్గంలో చేస్తున్న ఈ ప్రయోగం రేపు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో అమలు చేయడానికి ఒక నమూనాగా నిలుస్తుందని ఆకాంక్షించారు.

**శాఖల వారీగా సమీక్షలు**

ఈనెల 27వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ, హౌసింగ్ శాఖలపై కలెక్టర్లు, ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమీక్షలు నిర్వహించనున్నట్లు మంత్రి ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి సమస్యలను పారదర్శకంగా, వడివడిగా పరిష్కరించి ప్రజలకు మేలు చేకూరుస్తామని హామీ ఇచ్చారు.

**– ప్రజల ఆశీస్సులే నా బలం**

"మీరు మనస్ఫూర్తిగా ఆశీర్వదించి నన్ను గెలిపించారు. మీ ఇంటి పెద్ద కొడుకుగా మీ కష్టాలను తీర్చాల్సిన బాధ్యత నాపై ఉంది. అసాధ్యమైన హామీలు నేను ఇవ్వను కానీ.. మీరు అడిగే సమస్య న్యాయమైనదైతే దాన్ని పూర్తి చేసే బాధ్యత నాది" అని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రజల నుంచి విజ్ఞప్తులను స్వీకరించారు.

# కొట్లాడి సాధించుకున్న తెలంగాణ ఆగమైపోతుంది

**తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్ ఆవేదన**

**ఖమ్మంలో రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ జిల్లా కార్యాలయం ప్రారంభం**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**





కొట్లాడి సాధించుకున్న తెలంగాణ నేడు ఆగమైపోతుందని, కెసిఆర్ కుటుంబ పాలనతో తెలంగాణ కబంధహస్తాల్లో చిక్కుకుందని అటువంటి తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ అన్నారు. ఖమ్మం నగరంలోని మామిళ్ల గూడెంలో తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ జిల్లా నూతన కార్యాలయాన్ని కపిలవాయి దిలీప్ కుమార్ శనివారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన ఉద్యమాలలో ఆనాడు చురుకైన పాత్రను తను పోషించానని, కెసిఆర్ తో కలిసి చేసిన ఉద్యమాలు రాష్ట్రంలో ఉవ్వెత్తిన ఎగిసి పడిందని గుర్తు చేశారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణకు తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ అయ్యారని, ఉద్యమ సమయంలో దళితుడే ముఖ్యమంత్రి అని ప్రకటించిన కేసీఆర్ దళితులకు ఇవ్వకుండా తానే ముఖ్యమంత్రిగా ఉండి దళితులకు ఇచ్చిన మాట తప్పి కుటుంబ పాలన కొనసాగించాడని విమర్శించారు. కెసిఆర్ పాలనలో ఈ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందకుండా ఆగమై పోయిందని ఆరోపించారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్న పాలన ప్రజాభీష్టం మేరకు కొనసాగించాలని, ప్రజా వ్యతిరేక విధానాలు కొనసాగిస్తే ఏ ప్రభుత్వం అయినా ఎల్లకాలం కొనసాగలేవని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న తాజా రాజకీయ పరిణామాలను తమ పార్టీ నిశితంగా పరిశీలిస్తుందని, ప్రజల పక్షాన నిలబడి కొట్లాడి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రజలు తమ పార్టీని ఆదరించి మరింత ముందుకు కొనసాగించేందుకు తమ సహాయ సహకారాలు అందించి ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి బీరప్ప, కోశాధికారి కె .గిరీష్, యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ విక్రమ్ శర్మ, సూర్యాపేట అధ్యక్షులు డాక్టర్ సోమ గాని నరేందర్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు జానీ మహమ్మద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం వెంకటేశ్వర చారి, స్టేట్ సెక్రెటరీ ఎన్. భాస్కరరావు, ఆర్ ఎల్ డి స్టేట్ జనరల్ సెక్రెటరీ సుధాకర్ యాదవ్, స్టేట్ జనరల్ సెక్రెటరీ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో చిన్నారులకు సృజనాత్మక సంబరం

**ఫస్ట్ కేంద్రంలో ఉచిత నృత్యం--కళల శిక్షణ**

**మహిళలకు ఆటంకం లేకుండా శిక్షణ... పిల్లలకు కొత్త నైపుణ్యాల బాట**

మహబూబ్‌నగర్. ఏప్రిల్ 25 అక్షర కలం : వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా చిన్నారులకు అరుదైన అవకాశం కల్పిస్తూ మహబూబ్‌నగర్ ఫస్ట్ కార్యాలయం ముందడుగు వేసింది. కార్యాలయంలో వివిధ కోర్సుల్లో శిక్షణ పొందుతున్న మహిళలు తమ చిన్నారులను వెంట తీసుకువస్తున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, ప్రత్యేక వేసవి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచనల మేరకు ఈ కార్యక్రమం అమలు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా చిన్నారులకు సాంప్రదాయ నృత్యంతో పాటు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్‌లో పూర్తిగా ఉచితంగా శిక్షణ అందిస్తున్నారు.



నిష్ణాతులైన శిక్షకుల ఆధ్వర్యంలో పద్ధతిగా తరగతులు నిర్వహిస్తున్నట్లు మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ పేర్కొన్నారు. చిన్నారుల వయస్సు, ఆసక్తులకు అనుగుణంగా బోధన అందిస్తూ వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే దిశగా శిక్షణ కొనసాగుతోంది. ఈ ప్రత్యేక కార్యక్రమంతో మహిళలు తమ శిక్షణను ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగించగలుగుతున్నారని, అదే సమయంలో చిన్నారులు సృజనాత్మకతను పెంపొందించుకుంటూ వేసవి సమయాన్ని సార్థకంగా మలుచుకుంటున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన పిల్లలకు ఇది మరింత ఉపయోగకరంగా మారిందని వెల్లడించారు. సాంప్రదాయ కళలపై ఆసక్తి పెంపొందించడం, చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న మహిళలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ, పిల్లల భవిష్యత్తు కోసం తీసుకుంటున్న ఈ చర్యలు ఆదర్శప్రాయమని అభిప్రాయపడ్డారు.

# జనగణన పనుల్లో ఎంఈఓలకు హోదా లేక గందరగోళం... అధికారిక ఉత్తర్వులు ఇవ్వాలంటూ కలెక్టర్‌కు వినతి

మహబూబ్‌నగర్. ఏప్రిల్ 25 అక్షర కలం : జనగణన--2027 కార్యక్రమంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ మండల విద్యాధికారులకు (ఎంఈఓలు) ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ఉత్తర్వులు లేకపోవడం గందరగోళానికి దారితీస్తోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే నేలస్థాయిలో అనేక కీలక పనులు చేపడుతున్నప్పటికీ, అధికారిక హోదా లేకపోవడంతో పరిపాలనా సమస్యలు తలెత్తుతున్నాయని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. జనగణనకు సంబంధించిన సిబ్బంది సమీకరణ, శిక్షణా కార్యక్రమాల నిర్వహణ, కేంద్రాల ఏర్పాట్లు, ప్రాథమిక ప్రణాళికల అమలు వంటి పనులను ఎంఈఓలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అయితే ఈ బాధ్యతలు అన్నీ అధికారిక ఉత్తర్వులు లేకుండానే కొనసాగుతున్నందున నిర్ణయాధికారంలో స్పష్టత లేకపోవడం, ఫీల్డ్ స్థాయిలో సిబ్బంది సహకారం పొందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. జనగణన వంటి అత్యంత ప్రాధాన్యమైన జాతీయ కార్యక్రమం సజావుగా సాగాలంటే బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారులకు తగిన హోదా, అధికారాలు అవసరమని ఎంఈఓలు అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో మండల విద్యాధికారులను "అడిషనల్ ఛార్జ్ సెన్సస్ ఆఫీసర్లుగా" అధికారికంగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ వినతిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం. జనగణన--2027 కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తాము పూర్తిస్థాయిలో కృషి చేస్తామని ఎంఈఓలు స్పష్టం చేశారు. అధికారిక ఉత్తర్వులు జారీ అయితే పనుల్లో సమన్వయం మెరుగై, అమలు వేగవంతం అవుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీహెచ్ఎంఏ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి. మురళి క్రిష్ణ, ఎంఈఓ నాగ్యనాయక్, ఎంఈఓ లక్ష్మణ్ సింగ్, జీహెచ్ఎం బసిత్ పాల్గొన్నారు.



# మంత్రి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులు పంపిణీ.....



**మెదక్/ కొల్చారం ఏప్రిల్ 25(అక్షరక లం):-**

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను శనివారం మెదక్ ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్, మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి లతో కలిసి శనివారం ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్ డి ఓ రమాదేవి, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, వివిధ మండలాల చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులు, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# గురుకులాల ప్రగతిలో గురువుల పాత్ర అమోఘం

క్రమశిక్షణే ఆభరణం - విజయమే గమ్యం

స్వేరో జిల్లా అధ్యక్షులు తగరం శ్రీకాంత్ స్వేరో

గురుకుల విద్యార్థులకు స్వేరో నెట్వర్క్ ఘన వీడ్కోలు

సెలవుల్లోనూ 'లక్ష్యం' వీడొద్దు



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం,గురుకులాల ప్రగతిలో గురువుల పాత్ర అమోఘం అని, ఖమ్మం జిల్లాలోని గురుకుల పాఠశాలల్లో విద్యా సంవత్సరాన్ని అత్యంత క్రమశిక్షణతో, ఉత్తమ ఫలితాలతో పూర్తి చేసుకున్న విద్యార్థినీ విద్యార్థులకు స్వేరో జిల్లా అధ్యక్షులు తగరం శ్రీకాంత్ స్వేరో శనివారం ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు తగరం శ్రీకాంత్ స్వేరో మాట్లాడుతూ.. విద్యార్థులను కేవలం పాఠాలకే పరిమితం చేయకుండా, వారిని బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దుతున్న జోనల్ ఆఫీసర్ అలివేలు, వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్‌కు, అహర్నిశలు శ్రమిస్తున్న ఉపాధ్యాయ బృందానికి, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాణ్యమైన విద్యతో పాటు, విద్యార్థుల ఆరోగ్య సంరక్షణలో వారు చూపిస్తున్న చొరవ అభినందనీయమని కొనియాడారు.

**సెలవుల్లోనూ 'లక్ష్యం' వీడొద్దు :**

వేసవి సెలవుల కోసం ఇళ్లకు వెళ్తున్న విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా, తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూనే కొత్త నైపుణ్యాలను పెంపొందించుకోవాలని స్వేరో నెట్వర్క్ ఆకాంక్షిస్తుందన్నారు. సెలవుల్లో పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారి బంగారు భవిష్యత్తుకు పునాది వేసేలా సముచిత మార్గదర్శకత్వం అందించాలని కోరారు. కొత్త లక్ష్యాలతో, రెట్టింపు ఉత్సాహంతో తదుపరి విద్యా సంవత్సరానికి సిద్ధం కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ?ఈ సందర్భంగా స్వేరో జిల్లా కమిటీ తరుపున విద్యార్థులందరికీ ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు.

# నర్సాపూర్‌లో 'కళ్యాణ' రచ్చ.. మంత్రి వర్సెస్ ఎమ్మెల్యే....

- రూ. 2500 సాయంపై ప్రశ్నిస్తే.. అప్పుల పురాణం విప్పిన మంత్రి...

**మెదక్ /కొల్చారం ఏప్రిల్ 25(అక్షర కలం):-**

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి పర్యటన నర్సాపూర్‌లో పొలిటికల్ హీట్ పెంచింది. కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ వేదికగా మంత్రి వివేక్, ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మధ్య మాటల యుద్ధం జరగడంతో సభ రసాభాసగా మారింది. మహిళలకు ఇస్తామన్న రూ. 2500 సాయం ఏమైందని ఎమ్మెల్యే ప్రశ్నించగా.. "కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయడం వల్లే ఈ పరిస్థితి" అంటూ మంత్రి ఘాటుగా బదులిచ్చారు. ఆర్టీసీ సమ్మెపై మంత్రి చేసిన విమర్శలతో ఒక్కసారిగా సెగ రాజుకుంది. ఇరు పార్టీల కార్యకర్తలు 'జై కాంగ్రెస్.. జై బీఆర్ఎస్' అంటూ పోటీ నినాదాలు చేయడంతో ఫంక్షన్ హాల్ దద్దరిల్లింది. కలెక్టర్ ప్రతిమాసింగ్ జోక్యం చేసుకున్నా పరిస్థితి అదుపులోకి చేసే ప్రయత్నం చేయగా అక్కడ నుంచి ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి వెళ్లిపోయారు . సాయం కోసం వచ్చిన ఆడబిడ్డల సాక్షిగా 'అధికార, ప్రతిపక్ష నేతలు' పరస్పర దూషణలకు దిగడం చర్చనీయాంశంగా మారింది.



# నర్సాపూర్ మున్సిపాలిటీ నగరాభివృద్ధికి రూ.15కోట్లు.....

- ప్రజల శ్రేయస్సే లక్ష్యం...
- ప్రజాప్రతినిధులు సేవాభావంతో పనిచేయాలి....
- సంబరంగా ఇందిరమ్మ గృహప్రవేశాలు....
- మెదక్ ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి....

**మెదక్/ కొల్చారం ఏప్రిల్ 25(అక్షర కలం):-**

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో శనివారం నారాయణపూర్ గ్రామాల్లో బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి నర్సాపూర్ మున్సిపాలిటీ 04 ,6 వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నర్సాపూర్ పర్యటనలో తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు మరియు భూగర్భ శాస్త్ర మంత్రిత్వ శాఖల మంత్రి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి పర్యటన. నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు మరియు భూగర్భ శాస్త్ర మంత్రిత్వ శాఖల మరియు మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి శనివారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి ,జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ , మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ రాజయాదవ్ , గ్రంధాలయ చైర్మన్ చిలుముల సుహాసినిరెడ్డి, మెదక్ ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజి రెడ్డి ప్రజా ప్రతినిధులతో కలిసి, మంత్రి పాల్గొన్నారు. మొదటిగా నగర అభివృద్ధి





పథకం కింద నర్సాపూర్ మున్సిపాలిటీ లో 15 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మ రెడ్డి తో మెదక్ కలెక్టర్ ప్రతిమ సింగ్ తో కలిసి మంత్రి వివేక్ వెంకటస్వామి శంకుస్థాపన చేశారు. అనంతరం పర్యటనలో భాగంగా మంత్రి నర్సాపూర్ 04,,06 వ వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు వార్డ్ (4ష్ట) దుద్దాల దుర్గమ్మ భర్త అశోక్, 6ష్ట వార్డు మహమ్మద్ షకీరా బేగం భర్త యూసఫ్ ఉద్దీన్, గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని, పూజలు నిర్వహించి లబ్ధిదారులతో కలిసి గృహాలను ప్రారంభించారు.

అనంతరం నారాయణపూర్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమ సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా బడిబాట కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నర్సాపూర్ పట్టణ అభివృద్ధికి ప్రత్యేక మున్సిపల్ సమావేశం ఏర్పాటు చేసి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు సూచించారు. మున్సిపాలిటీ నగరాభివృద్ధికి రూ.15 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రజల శ్రేయస్సే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రాజకీయాలకు అతీతంగా అందరికీ సమానంగా అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేయాలని సూచించారు. వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు ప్రతిరోజూ సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలతో నిత్యం ఉంటూ ఉదయం, సాయంత్రం సమయం కేటాయిస్తే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు. ప్రజా ప్రభుత్వం నిరంతరం ప్రజల కోసం పని చేస్తుందని, ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యతగా ప్రజలకు సేవ చేయాలని మంత్రి కోరారు. కొత్తగా ఎన్నికైన సభ్యులు అధికారులతో సమన్వయం చేసుకొని సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందించే విధంగా విద్యావ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ఉచితంగా అందిస్తున్నామని నమోదు పెంచుకోవాలని ఆ దిశలో జరిగే బడిబాట కార్యమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దారులు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 6 గ్యారంటీల్లో..... ఇందిరమ్మ ఇళ్ల పథకం....- మంత్రి వివేక్ వెంకటస్వామి....

**మెదక్ /కొల్చారం ఏప్రిల్ 25(అక్షర కలం):-**

నర్సాపూర్ మున్సిపాలిటీలో నూతనంగా నిర్మించిన రెండు ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలను మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి లబ్ధిదారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరాగాంధీ ఆ రోజుల్లో పేద ప్రజలకు గరీబి హటావో అనే నినాదంతో అసైన్డ్ భూములు, ఇందిరమ్మ ఇల్లు నిర్మించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2009లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని చెప్పి లబ్ధిదారులకు లక్ష రూపాయలు ఇవ్వడం జరిగింది.మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. గత బిఆర్ఎస్ పార్టీ నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి 10 సంవత్సరాలు మోసం చేసింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో ఇందిరమ్మ ఇల్లు కట్టించాలని చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుందన్నారు. అందులో భాగంగా ఈరోజు నర్సాపూర్ లో నియోజకవర్గంలో 3500 ఇండ్లు కట్టుకోవడం జరుగుతుంది అన్నారు..ఈ సందర్భంగా 192 ఇండ్ల నిర్మాణం జరుగుతోంది అన్నారు. 100 ఇందిరమ్మ ఇండ్లు రెడీ ఉన్నాయని ఆయన అన్నారు. త్వరలో అన్నీ కూడా ప్రారంభిస్తామన్నారు.మొదటి దపాలో ఇందిరమ్మ ఇల్లు రానివారికి వచ్చే సంవత్సరంలో ఇంకొక 2,500 ఇల్లు మంజూరు చేస్తామన్నరు. అర్హులైన పేదలందరికీ ఈ ఇండ్లు



వచ్చేలా చూస్తామన్నారు. అందరూ ఓపిక పట్టలన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే స్తోమత లేనటువంటి అర్హులకు కాంగ్రెస్ కార్యకర్తలు సహాయం చేసి ఇందిరమ్మ ఇల్లు కట్టించే బాధ్యత తీసుకోవాలని సూచించారు.ఐదు సంవత్సరాల వ్యవధిలో రాష్ట్రంలో 17 లక్షల ఇండ్లు నిర్మించాలని రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారని దానికి అందరు దీనికి సహకరించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో నర్సాపూర్ నియోజకవర్గంలో 100 శాతం అమలు చేయాలని అధికారులకు ఆదేశించారు.600 స్క్వేర్ ఫీట్స్ కన్నా తక్కువ స్థలంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవాలన్నారు. దింతో దానికి సంబంధించినబిల్లు కూడా వెంటనే జనరేట్ అవుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల సరిగ్గా రాని విషయంలో మంత్రి



పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రెండు రోజుల్లో క కలెక్టర్ తో రివ్యూ మీటింగ్ పెట్టడం జరుగుతుందని. దానికి సంబంధించిన పూర్తి వివరాలు దగ్గర పెట్టుకొని పూర్తి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి ,జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ , మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ రాజ యాదవ్ , గ్రంధాలయ చైర్మన్ చిలుముల సుహాసినిరెడ్డి, మెదక్ ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజి రెడ్డి, మెదక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ల డ్రైవింగ్‌పై ప్రత్యేక డ్రైవ్

**5 మంది మైనర్లు పట్టుబాటు -- తల్లిదండ్రులకు కఠిన హెచ్చరిక**

**మహబూబ్‌నగర్. ఏప్రిల్ 25 .అక్షర కలం**

: జిల్లాలో మైనర్ల డ్రైవింగ్‌పై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె. రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ డ్రైవ్‌లో ఐదుగురు మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. వెంటనే వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి, తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... వేసవి సెలవుల కారణంగా మైనర్లు ద్విచక్ర వాహనాలతో రోడ్లపైకి వస్తున్నట్లు గమనిస్తున్నామని తెలిపారు. దీంతో ప్రమాదాల ముప్పు పెరుగుతోందని, కొన్నిసార్లు ప్రాణనష్టం కూడా జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లల భవిష్యత్తు దృష్ట్యా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే తల్లిదండ్రులపైనే కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ బాల్య నాయక్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



# 27న ప్రజావాణి కార్యక్రమం రద్దు..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25:**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించిన గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖల సమస్యలపై ప్రభుత్వం ఏప్రిల్ 27వ తేదీన హైదరాబాద్ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినందున 27వ తేదీన ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని, మే 4వ తేదీ సోమవారం నుంచి ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955